కర్నూలు | నంద్యాల
వార్త
16 జూలై , 2023 ఆదివారం పేజీలు 4

పురోగతి లేని వారితో సమీక్షించండి

: జిల్లా కలెక్టర్ డా.జి.సృజన టెలి కాన్ఫరెన్స్

కర్నూలు, జూలై 15, ప్రభాతవార్త:
సచివాలయ పరిధిలో హౌసింగ్ నిర్మాణంలో పురోగతి లేని ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్షలు నిర్వహించి ఏ ఒక్క సచివాలయ పరిధిలో జీరో పురోగతి రాకుండా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లను, ఎంపీడీవోలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శనివారం ఉదయం స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఇంజనీర్లతో హౌసింగ్, ఉపాధి హామీ పథకం అమలు, జగనన్న సురక్ష, విద్యాశాఖ అంశాల పై జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 3 నుండి 13వ తేదీ వరకు 121 సచివాలయాల్లో పురోగతి జీరో ఉందని, సంబంధిత సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్షలు నిర్వహించి ఏ ఒక్క సచివాలయంలో కూడా పురోగతి సాధించకుంటే చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లను, ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా కృష్ణగిరి మండలంలో 3 సచివాలయాలు, ఆదోని మండలంలో 12 సచివాలయాలు, నందవరంలో 7 సచివాలయాలు, హాలహర్వి మండలంలో 7 సచివాలయాలు, కర్నూలు లో 9 సచివాలయాలు ఆస్పరి మండలంలో కొన్ని సచివాలయాలు జీరో పురోగతి నమోదు చేశారని గత సమావేశంలో సచివాలయాల వారీగా జీరో పురోగతి సాధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్షలు నిర్వహించుకొని జీరో పురోగతి ఉండకుండా చర్యలు తీసుకోవాలని చెప్పినప్పటికీ కూడా సమీక్షలు నిర్వహించడం లేదని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించి పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత మండలాల ఎంపీడీవోలను, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. బేస్మెంట్ లెవెల్ నుండి కంప్లీషన్ స్థాయి స్టేజ్ కన్వర్షన్ పనులలో తక్కువ లక్ష్యాలు ఉన్నప్పటికీ కూడా జీరో పురోగతి ఉండటం ఏంటని కోడుమూరు, హాలహర్వి, ఆదోని మండలాల హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రశ్నించారు, బేస్మెంట్ లెవెల్ నుండి కంప్లీషన్ స్థాయి స్టేజ్ కన్వర్షన్ పనులలో పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కంప్లీషన్ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలలో గోనెగండ్ల, ఓర్వకల్ తక్కువ శాతం లో ఉన్నారని త్వరితగతిన పనులు పూర్తిచేసి పురోగతి సాధించే విధంగా 2లో

రైతులు వర్షాధార పంటలు.. మాత్రమే వేసుకోండి

: జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్

నంద్యాల,జూలై 15,ప్రభాతవార్త:
వర్షా బావ పరిస్థితుల దృష్ట్యాకెసి కెనాల్, తెలుగు గంగా, ఎస్సార్బీసి ఆయుకట్టుదారులు ఈ ఖరీఫ్ సీజన్లో వర్షాధార పంటలు మాత్రమే వేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ శనివారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సంవత్సరం 2023 ఖరీఫ్ సీజన్ మొదలైనప్పటి నుంచి కృష్ణా, తుంగభద్ర నదులలో నీటి ప్రవాహం లేనందున, అలాగే శ్రీశైలం జలాశయంలో ప్రస్తుత నీటి నిల్వలను దృష్టిలో ఉంచుకొని కెనాల్, తెలుగు గంగ, ఎస్సార్బీసి ఆయుకట్టుదారులు వర్షాధార పంటలు మాత్రమే వేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తొందరపడి వరి పంటలు వేసుకోరాదని ఆయన సూచించారు. నదులలో ఇన్ఫ్లో ఆధారంగా తుంగభద్ర శ్రీశైలం జలాశయాల నుంచి నీరు చేరిన పిదప ఖరీఫ్ పంటలకు నీటి సరఫరాపై సాధ్యసాధ్యాలను ఐఏబి సమావేశంలో తీర్మానించి రైతులకు తెలియజేస్తామని ఆయన తెలిపారు.

ఏపిలో ఇల్లులేనోడు పవన్ కళ్యాణ్..!

● పగిడ్యాలలో మంత్రి రోజ, శాప్ చైర్మెన్ బైరెడ్డికి ప్రజలు ఘనస్వాగతం

పగిడ్యాల, జూలై 15, ప్రభాతవార్త
ఏపిలో ఇల్లుకూడా లేని జనసేన అధ్యక్షుడు పవన్కళ్యాణ్ ఎంఎల్ఏలను, మంత్రులను సిఎంను సహితం ఎవడనీ మాట్లాడుతున్నాడనీ ఏమైనా సంస్కారంవుందా అనీ పర్యాటక, సాంస్కృతిక, యువజనాభివృద్ధి శాఖ మంత్రి అర్.కె.రోజా అన్నారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ముచ్చుమర్రిలో ఎపి శాప్ చైర్మెన్ బైరెడ్డి స్వగృహంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మంత్రి రోజా మాట్లాడుతూ ఏపిలో ఇల్లుకూడా లేనివాడు ఏమి మాట్లాడుతున్నాడనీ, 175 నియోజకవర్గాలో జనసేనకు అభ్యర్థులుకూడా లేరనీ, 2024రానున్న ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులు 175 నియోజవార్గలో విజయ కేతనం ఎగురవేయడం తధ్యమన్నారు. వార్డు మెంబరుకూడా గెలవలేనోడు పవన్ కళ్యాణ్ సభ్యత సంస్కారం లేకుండా ప్రజాప్రతినిధులను మాట్లాడటం సిగు సేటన్నారు. పవన్కు ఫ్యాన్స్ ఉనా ్నరు సిఎం జగన్కు సోల్జర్స్ వున్నారనీ ప్రాణమిచ్చేవారు ఉన్నారన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడనీ విధానం ఏమీ బాగాలేదనీ, అరోగ్యంబాగాలేకుంటే కరెంట్ షాక్ పెడితే ఎలా ఊగిపోతాడో అలా ఊగిఊగి ప్రసంగాలు చేస్తున్నారన్నారు. విప్లవకారుడని చెపుతున్నారనీ అంతత్యాగం చేసే గుణం మేమాత్రం లేదన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడాభివృద్ధి కోసం నిధులను కేటాయించడం తోపాటు ఇండోర్ స్టేడియంలను ఏర్పాటు చేశామనీ, అందుకు నిదర్శనం నందికొట్కూరు, పగిడ్యాలలో రెండు ఇండోర్స్టేడియంలు రూ.న 2.38కోట్లతో నిర్మాణం చేసి ప్రారంభించడం జరిగింద న్నారు. అంతేకాకుడా మండల జిల్లా, రాష్ట్రస్థాయిలో క్రీడాపోటీలు నిర్వహించి వారి సిఎం ప్రైజ్మనీ ఇండంజరిగింద న్నారు. రాష్ట్రస్థాయిలో క్రీడాపోటీలు నిర్వహించి సిఎం కప్ ప్రైజ్మని తిరుపతిలో క్రీడాకారులకు అందజేయడం జరిగిందన్నారు. క్రీడాకారులలో క్రీడా స్ఫూర్తి తో రాష్ట్రవ్యాప్తంగా క్రీడా సంబరాలు నిర్వహించామనా ్నరు.సిందూ క్రీడాకారిణి పటాపట్ కొట్టినట్లు రానున్న ఎన్నికల్లో సిఎం జగన్ పవన్కళ్యాణ్, చంద్రబాబును చిత్తుచిత్తుగా ఓడించడం జరుగుతుందన్నారు. బైరెడ్డి సిద్ధార్థరెడ్డి యువకుడు ఏదైనా మంచి పనులు చేయాలనీ తపన కల్గిన యువకుడనీ కితాబు ఇచ్చారు. తాను క్రీడలంటే ఎంతో ఇష్టమనీ, ఉభయుల సమన్వయంతో శక్తివంచనలేకుండా క్రీడాభివృద్ధి కోసం కృషిచేస్తున్నామనీ మంత్రి రోజా అన్నారు. శాప్ చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రోత్సహంతో స్థానిక సంస్థలు, జెడ్పీటిసి, సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించడం జరిగిందన్నారు. వందలాధిమందికి ఇళ్లపట్టాలు, ఇండోర్ స్టేడియం నిర్మాణానికి, అదేవిధంగా నియోజకవర్గంలో అభివృద్ధి కోసం నిదులు మంజూరు చేసినందుకు సిఎంకు మంత్రి రోజాకు ధన్యవాదాలన్నారు. నియోజకర్గంతో రూ. 30కోట్లతో అభివృద్ధిపనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జగనన్న స్పోర్ట్సు కిట్లు స్టేడియంల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. సంగమేశ్వరం, కొలనుభారతి, అభివృద్ధి కోసం మంత్రి రోజా సహకారం అందించాలనీ కోరారు. నియోజకవర్గ ప్రజలు తనను ఎంతో అభిమానించడం తోటు ఒక్కపిలుపుతో వేలాదిమంది తరలివచ్చి కార్యక్రమాలు విజయవంతం చేస్తున్నందుకు వారికి జీవితాంతం రుణపడివుంటాన్నారు. నందాల ఎంపి అభివృద్ధి కోసం నిధులను కేటాయించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ● వివరాలు 2లో

పగిడ్యాల జెడ్పీపాఠశాల క్రీడామైదానం శివారులో రూ. 1.19కోట్లతో నిర్మించిన ఇండోర్ స్టేడియం ప్రారంభానికి శనివారం మధ్యహ్నం విచ్చేసిన పర్యటక, సాంస్కృతిక, యువజనాభివృద్ధిశాఖమంత్రి వర్యులు అర్.కె.రోజ, ఎపిశాప్చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మనందరెడ్డిలకు జెడ్పీటీసి పుల్యాల దివ్య, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు పల్లె అరుణమ్మ అధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. పాలమర్రి నుంచి మోటర్బైకులతో వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీగా వచ్చారు. దళితకాలనీలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు మంత్రి రోజ, శాప్చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, ఎంపి పోచా బ్రహ్మనందరెడ్డిలు వేశారు. అనంతరం బస్టాండులో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలువేశారు. ఈసందర్భంగా మాజీ జెడ్పీటీసి పుల్యాల నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గంలో రూ. 30కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టం జరిగిందన్నారు. ప్రతిపక్షపార్టీలతోపాటు మిగతా పార్టీలు బోరుకు వచ్చాయన్నారు. రానున్న ఎన్నికల్లోవైకాపా ఘనవిజయం సాధించడం తధ్యమన్నారు.

ఛాతుర్మాస దీక్ష.. స్వీకరించిన పీఠాధిపతి

- రెండు నెలల పాటు కొనసాగనున్న దీక్ష
- లోక కళ్యాణం కోసమే అన్న అధికారులు

మంత్రాలయం,జూలై 15,ప్రభాతవార్త:
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శనివారం ఛాతుర్మాస దీక్షను స్వీకరించారు.లోక కళ్యాణం కోసం అనగా ప్రజలు పాడిపంటలు,ఆయురారోగ్యాలు,సుఖ సంతోషాలతో జీవించాడానికి ఈ దీక్షను చేపట్టినట్లు శ్రీమఠం అధికారులు తెలిపారు.సుమారు రెండు నెలల పాటు పీఠాధిపతి ఈ దీక్షలో ఉంటారు.11వ ఛాతుర్మాస దీక్షను చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.ఈ దీక్షల సందర్భవగా పీఠాధిపతి శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీ వాదీంద్రతీర్థులు మిగిలిన అన్ని బృందావనాలకు పూజలు చేశారు.కుందాపురలో ఉన్న శ్రీ వ్యాసరాజమఠం పీఠాధిపతి శ్రీ లక్ష్మీంద్రతీర్థులు ఈ ఛాతుర్మాస దీక్షలో పాల్గొన్నారు. ఈ వేడుకలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమంలో ఏఏఓ మాధవశెట్టి,జోనల్ మేనేజర్ శ్రీవతి ఆచారి,మేనేజర్లు ఎస్కె శ్రీనివాసరావు,వెంకటేష్జోషి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి,పిఆర్ఓ వ్యాసరాజాచారి, ద్వారపాలక అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి అధిక ప్రాధాన్యత..

- గత మూడేళ్లలో విద్యారంగంపై రూ.35వేల కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం
- దేశంలో ఎక్కడాలేని విధంగా నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత మన ప్రభుత్వానికే సొంతం
- విద్యావ్యవస్థలో ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి
- రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్



ఆదోని,జూలై 15,ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని,గత మూడేళ్లలో విద్యారంగంపై రూ.35వేల కోట్లు ఖర్చు చేపట్టారని అలాగే దేశంలో ఎక్కడాలేని విధంగా నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత మన ప్రభుత్వానికే సొంతం అని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని లేబర్ కాలనీ, ఆర్ఆర్ ఉన్నత పాఠశాలను, క్రాంతినగర్లోని సంతన్నపేట ప్రైమరీ స్కూల్, ఎస్కెడి కాలనీలోని బాలికల కళాశాలను రాష్ట్ర విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు పుస్తకాలలో ఉన్న పాఠ్యాంశాలను నిర్ధేశి సమయంలో చెబుతున్నారా.. విద్యార్థులకు క్లాస్ వర్క్ ఏ విధంగా చేయిస్తున్నారని పరిశీలించడం జరిగిందని, ఉపాధ్యాయులు చెబుతున్న పాఠాలను విద్యార్థులు క్లాస్ వర్ క్లో రాయడం లేదని, విద్యార్థులు క్లాస్ వర్ క రాసే భాద్యత ఉపాధ్యాయుల మీద ఉంటుందని,ఉపాధ్యాయులు వారి భాద్యతను సక్రమంగా నిర్వహించలేదని వారి యొక్క పనితీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులందరు నిర్ధేశిత సమయంలో పాఠాలు విద్యార్థులకు భోదించాలన్నారు. మీరు చెప్పిన పాఠాలను విద్యార్థులు వారి క్లాస్ వర్ క్లో వ్రాసే విధంగా చూడాలని వారు ఏదైనా తప్పులు వ్రాస్తే వాటిని కరెక్షన్స్ చేసి విద్యార్థులకు మరల వాటి గురించి వివరించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యకు సంబంధించి 6నుండి 10వ తరగతి అనేది విద్యకు ఒక పునాది రాయి లాంటిదని ఉపాధ్యాయులు విద్యార్థులను మన ఇంట్లో ఉండే పిల్లలలాగ భావించి వారి యొక్క విద్య పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. నాడు-నేడు ద్వారా మంజూరైన నిధులను ముందుగా విద్యార్థులకు అవసరమైన బెంచెస్,టాయిలెట్స్కు అవసరమైన ప్లంబింగ్,నీటి సదుపాయం ఏర్పాటు చేయాలని ప్రిన్సిపల్కు ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలను నిరంతరం పర్యవేక్షణ చేయాలని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్కు ఆదేశించారు.

గ్రాస్ ఎన్రోల్మెంట్ రెటియో(జిఈఆర్) సర్వే తనిఖీ :
పట్టణంలోని వెంకన్న బావి కాలనీలో వాలంటీర్,ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ద్వారా జరుగుతున్న స్థూల నమోదు నిష్పత్తి జిఈఆర్ సర్వేను తనిఖీ చేశారు. సర్వే ద్వారా వాలంటీర్ పరిధిలో ఉండే ఇంటిలో ప్రతి ఒక్క విద్యార్థి విద్యాభ్యాసంకు సంబంధించిన సర్వేను జిఈఆర్ యాప్లో నమోదు చేయాలని ఎవరైనా విద్యార్థి డ్రాప్ అవుట్ విద్యార్థిగా ఉంటే వారిని ఆ విద్యార్థిని కలిసి ఎందుకు పాఠశాలలకు రావడం లేదని వివరాలు తెలుసుకుని చదువు యొక్క ప్రాధాన్యతను ఆ విద్యార్థికి తెలియజేసి తిరిగి పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డ్రాప్ అవుట్ విద్యార్థులకు మరియు ఫెయిల్ అయిన విద్యార్థులకు కూడా రీ అడ్మిషన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ప్రభుత్వం అందిస్తున్న అమ్మఒడి,విద్యాదీవెన పథకాలకు కూడా అర్హత ఉంటుందని విద్యార్థులకు తెలియజేసి వారిని బడికి పంపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జెడి వెంకటకృష్ణరెడ్డి,డిఈఓ రంగారెడ్డి, బాలికల జిసిడిఓ సునీత,పిఓఎస్ఎస్ఈ(సర్వ శిక్ష అభియాన్) ప్రాజెక్టు అధికారి వేణుగోపాల్, ఏడి శ్యామూల్ పాల్,ఎంఈఓ శివరాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతిని ప్రేమించు.. పర్యావరణాన్ని రక్షించు..!

కర్నూలు విద్య,జూలై 15,ప్రభాతవార్త
ప్రతిఒక్కరు ప్రకృతిని ప్రేమించి..పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని.. నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ మహ్మద్ అల్తాఫ్ అన్నారు. శనివారం నగరంలోని స్థానిక మాదవనగర్లో నారాయణ పాఠశాలలో వనమహోత్సవం నిర్వహించారు. స్కూల్ ఏ�జిఎం రమేష్ కుమార్ ఆదేశాల మేరకు ఈకిడ్స్,ఈచాంప్స్ విభాగం విద్యార్థులు నిర్వహించిన వనమహోత్సవ ర్యాలీని ప్రిన్సిపల్ జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు స్కూల్ సమీప కాలనీ వాసులకు మొక్కల పెంపకం,పర్యావరణం వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మహమ్మద్ అల్తాఫ్ మాట్లాడుతూ వనాలు పెంచే ఉద్దేశ్యంతో సమూహంగా అధిక సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని వన మహోత్సవం అంటారన్నారు. మానవుని మనుగడకు అవసరమైన వాటిలో అతిముఖ్యమైనవి చెట్లు,చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంచేలా ప్రోత్సహించాలన్నారు. మొక్కలు పర్యావరణ కాలుష్యం,సమతుల్యతను మారుస్తాయన్నారు. మొక్కలు అంతరిస్తే ప్రమాదం సంభవిస్తుందని కావున మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ దుర్గాలక్ష్మి,వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరి,రాధ,సాఫ్ట్ స్కిల్ టీచర్ నాగరాజు పాల్గొన్నారు.

శాంతిభద్రతలపై ఉపేక్షించేది లేదు : జిల్లా ఎస్పీ జి.క్రిష్ణకాంత్

- వెల్దుర్తి, క్రిష్ణగిరి పోలీస్స్టేషన్ల ఆకస్మిక తనిఖీ..

వెల్దుర్తి,జులై15,ప్రభాతవార్త
శాంతిభద్రతలపై ఎవరిని ఉపేక్షించేది లేదని కర్నూలు జిల్లా ఎస్పీ జి.క్రిష్ణకాంత్ అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి,క్రిష్ణగిరి పోలీస్ స్టేషన్లను శనివారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.రికార్డులు పరిశీలించారు.నేరాల వివరాలను వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సూచనలు చేశారు.పోలీస్స్టేషన్కు న్యాయం కోసం వచ్చిన వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారికి న్యాయం చేయాలన్నారు. అనంతరం ఫ్యాక్షన్ గ్రామమైన చెరుకులపాడును జిల్లా ఎస్పీ సందర్శించారు.అక్కడ ఏర్పాటుచేసిన పికెట్ను ఆయన పరిశీలించారు.అదేవిధంగా క్రిష్ణగిరి పోలీస్స్టేషన్ను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు.పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలన్నారు.వెల్దుర్తిలో ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఎస్సైను ఆదేశించారు.సిఐ కార్యాలయంలో సిబ్బంది కొరత ఉన్నట్లు పాత్రికేయులు జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు.ఈ తనిఖీల్లో ఎస్పీ వెంట వెల్దుర్తి,క్రిష్ణగిరి ఎస్సైలు చంద్ర శేఖర్రెడ్డి,సురేష్,ఏఎస్సై బాలక్రిష్ణ, హెడ్కాని స్టేబుల్ సుధాకర్,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

'డోన్'లో 'సెంట్రల్ స్కూల్'..!

: ఆర్థికమంత్రి బుగ్గన అభ్యర్థనతో కదిలిన కేంద్ర యంత్రాంగం
: పరిశీలించేందుకు వచ్చిన సెంట్రల్ స్కూల్స్ డిప్యూటీ సెక్రటరీ
: పేరంటాలమ్మ గుడివద్ద 13ఎకరాల్లో కేంద్రీయ విద్యాలయం
: స్థలం తక్షణమే కేటాయించాలని కలెక్టర్, ఆర్డిఓలకు సూచన
: ఐటిఐ కొత్త భవనాల్లో తాత్కాలిక క్లాస్ల ప్రారంభానికి ఏర్పాట్లు
: యద్దప్రాతిపదికపై ఫైల్ కదలాలని రెవిన్యూశాఖకు ఆదేశాలు 2లో

డోన్, జూలై 15, ప్రభాతవార్త
నియోజకవర్గ కేంద్రమైన డోన్ పట్టణానికి మరో కలికితురాయిలాంటి అభివృద్ధి పథకం రాబోతోంది. ఆర్థికమం త్రి బుగ్గన రాజారెడ్డి కేంద్రంను అభ్యర్థించి చేసిన విన్నపానికి స్పందించిన కేంద్ర యంత్రాంగం నాణ్యమైన విద్యను అందించడంలో పేరెన్నికగన్న కేంద్రీయ విద్యాలయ సంస్థ (సెంట్రల్ స్కూల్)ను డోన్లో ఏర్పాటుచేసేందుకు దాదాపుగా అంగీకారం తెలిపింది. కేవలం జిల్లా కేంద్రాలకే పరిమితమైన కేంద్రీయ విద్యాలయం బుగ్గన చేసిన కృషి కారణంగా ఇక్కడ ఏర్పాటు కావడం డోన్ అభివృద్ధి పుటల్లో మరో పేజీగా ఎక్కనుంది. ఇందుకు సంబంధించి శనివారం సెంట్రల్ స్కూల్స్ డిప్యూటీ సెక్రటరీ మంజునాథ్ ఆధ్వర్యంలో కేంద్ర బృందం డోన్ పట్టణానికి వచ్చింది. జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్తో కలసి డోన్ ఆర్ అండ్ బి అతిథి గృహంలో కేంద్రీయ విద్యాలయానికి సంబందించిన అన్ని వివరాలను చర్చించారు. తక్షణమే క్లాసులను ప్రారంభించడంతో

'డోన్'లో 'సెంట్రల్ స్కూల్'..!

(మొదటి పేజీ తరువాయి) :
పాటు స్థలాన్ని తమకు కేటాయించాలన్న ప్రతిపాదనను రెవిన్యూ యంత్రాంగం ముందు కేంద్ర మంజునాథ్ బృందం ఉంచింది. సెంట్రల్ స్కూల్‌కు స్థల కేటాయింపుతోపాటు తాత్కాలిక భవనాల్లో క్లాస్‌లను ప్రారంభించేందుకు అవసరమైన కేంద్ర అధికారుల అభ్యర్థన మేరకు అన్ని ప్రతిపాదనలను తక్షణమే సిద్ధం చేసి రెండురోజుల్లోగా కేంద్రానికి పంపేలా ప్రతిపాదనలను తనకు పంపాలని కలెక్టర్ మనజీర్ జిలానీ డోన్ ఆర్‌డిఓ, తహశీల్దార్ తదితర రెవిన్యూ యంత్రాన్ని కోరారు.
పేరంటాలమ్మవద్ద 13 ఎకరాలు కేటాయింపు:
పేరంటాలమ్మ గుడికి సమీపంలో కంబాలపాడు రోడ్‌లోని 13ఎకరాల్లో కేంద్రీయ విద్యాలయానికి అనువైనదిగా కేంద్రం బృందం అంగీకరించింది. రెవిన్యూవారు సూచించిన ఆ స్థలానికి వారు ఆమోదం తెలిపారు. 13ఎకరాలను తమకు స్వాదీనం చేయడంతోపాటు అక్కడవున్న కరెంట్ తీగలను, నాలుగు స్థంబాలను తొలగించి తమకు రెండు రోజుల్లో కేటాయిస్తూ ప్రతిపాదనల ఫైలును పంపాలని కెవి డిప్యూటీ సెక్రటరీ మంజునాత్ సూచించారు. ఇందుకు ఆర్‌డిఓ, తహశీల్దార్‌లు అంగీకరాం తెలిపారు. దీంతో పేరంటాలమ్మవద్ద 13ఎకరాల్లో కేంద్రీయ విద్యాలయం శాశ్వత భవనాలు, ఆటస్థలం ఏర్పాటుకానుంది.
ఐటిఐ న్యూ బిల్డింగ్స్‌లో తాత్కాలిక తరగతులు:
కేటాయించే స్థలంలో భవనాలను నిర్మించి తరగతులు ప్రారంభించేందుకు ఆలస్యం అవుతుందని తక్షణమే తాము తాత్కాలిక భవనాల్లో క్లాసులు ప్రారంభించాలని అందుకు అనువైన భవనాలు చూపించల్సిందిగా కేం ద్రం అధికారులు కోరారు. ఇందుకు పాతపేటలోని మున్సిపల్ ఆఫీస్ భవనాలను మొదటి ప్రాధాన్యతగా పరిశీలించాల్సిందిగా కోరారు. అక్కడికి వచ్చిన మంజునాథ్ బృందం ఆటస్థలం లేకపోవడంతో తాత్కాలికంగా సె ంట్రల్ స్కూల్ ఆక్కడ ప్రారంభించేందుకు వీలుకాదని తేల్చిచెప్పారు. దంతో మరో ప్రత్యామ్నాయంగా ఐటిఐలో కొత్తగా నిర్మిస్తున్న భవనాల బ్లాక్‌ను పరిశీలించాల్సిందిగా కోరడంతో ఐటిఐ గ్రౌండ్‌ను, అక్కడి భవనాలను పరిపీలించిన అనంతరం అందుకు అంగీకారం తెలిపారు. నాలుగు నెలల్లో భవన నిర్మాణాలను పూర్తిచేసి తమకు హ్యాండ్ ఓవర్ చేయాలని తమకు అదీనపర్చిన తక్షణమే తాత్కాలిక తరగతులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని డిప్యూటీ సెక్రటరీ తెలిపారు.
తరగతికి ఒక సెక్షన్‌తో 1నుంచి 10తరగతులు:
ప్రతి తరగతికి ఒక సెక్షన్‌తో 1నుంచి 10వతరగతివరకు కేంద్రీయ విద్యాలయం క్లాస్‌లు డోన్‌లో ప్రారంభించేందుకు అవసరమైన టీచింగ్ యంత్రాంగం, నాన్ టీచింగ్ స్టాఫ్, ఇతర సిబ్బంది నియామక ప్రక్రియను యుద్ధప్రాతిపదికపై చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఒక్కో తరగతి సెక్షన్‌కు 40 మంది ఉంటారని ప్రతి తరగతికి రెండు సెక్షన్‌లతో స్కూల్‌ను ప్రారంభించాలని ఆర్థికమంత్రి బుగ్గన రాజారెడ్డి కోరారని అయితే తాత్కాలిక భవనాల్లో రెండు సెక్షన్లు చేయడం సాధ్యం కాదని శాశ్వత భవనాలను ప్రారంభించిన వెంటనే ప్రతి తరగతికి రెండు సెక్షన్లు వుండేలా మొత్తదం స్కూల్‌లో 800మంది విద్యార్థులతో కొనసాగిస్తామని డిప్యూటీ సెక్రటరీ మంజునాథ్ తెలిపారు. కెవి డిప్యూటీ సెక్రటరీ మంజునాథ్, కలెక్టర్ మనజీర్ జిలానీలు కలసి పర్యటించిన కార్యక్రమంలో డోన్ ఆర్‌డిఓ, తహశీల్దార్‌లతోపాటు మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, ఎపి మీట్ కార్పోరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, జడ్పీటిసి రాజ్‌కుమార్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లి రామచంద్రుడు, సచివాలయాల కో కన్వీనర్ జాకీర్ హుస్సేన్, మంత్రి బుగ్గన రాజారెడ్డి ఓఎస్డీ ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళ దారుణ హత్య..!

తుగ్గలి,జూలై 15,ప్రభాతవార్త

తుగ్గలి మండలం జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపురం గ్రామంలో శనివారం అర్థరాత్రి సమయంలో పద్మా వతి (35)అనే మహిళ దారుణ హత్యకు గురైంది. ఎస్ఐ రామాంజనేయులు తెలిపిన వివరాల మేరకు అనంతపురం జిల్లా,గుంతకల్ మండలం ములకలపెంట గ్రామానికి చెందిన పద్మావతికి రాంపురం గ్రామానికి చెందిన గుంతకల్లు వెంకటేశ్వర్లుతో వివాహం జరిగింది. అయితే వీరికి ఒక కుమార్తె,కుమారుడు సంతానం ఉన్నారు. ఇటీవల పద్మా వతి,గుంతకల్లు వెంకటేష్ తమ కుమార్తెకు వై.టి చెరువుకు చెందిన అబ్బాయితో తాంబూలాలు మార్చుకోవడం జరిగిందని తెలిపారు. అయితే ఆ అమ్మాయి తమ అమ్మమ్మ వాళ్ల ఊరికి వెళ్లొస్తానని వెళ్లి అక్కడే ములకలపెంటలోనే పద్మావతి బంధు వుల అబ్బాయితో వివాహం చేసుకోవడం జరిగింది. దీంతో ఆగ్రహించిన పద్మావతి భర్త గుంతకల్లు వెంకటేష్ క్షణికా వేశానికిలోనై అర్థరాత్రి సమయంలో ఆమె నిద్రిస్తుండగా ఇంట్లోనే దారుణ హత్య చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయమై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

ఏపిలో ఇల్లులేనోడు పవన్ కళ్యాణ్..!

(మొదటి పేజీ తరువాయి) : చేపట్టిన అభివృద్ధి కార్యాక్రమాలకు జిల్లా లోని ఎంఎల్ఏలు, అర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిలను ఆహ్వానించి పెద్ద ఎత్తున 50వలే మందితో బహిరంగసభను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి బైరెడ్డి సిద్ధారెడి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు డాక్టర్ బైరెడ్డి మల్లికార్జున రెడ్డి, జెడ్పీటీసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటీసి పుల్యాల నాగిరెడ్డి, బంగా జెడ్పీటిసి జగదీశ్వరరెడ్డి, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, మండల ఉపాధ్యక్షురాలు పల్లె అరుణమ్మ, సర్పంచ్ పెరుమాల శేషన్న, మాజీ మార్కెట్ యార్డు చైర్మెన్ రామకృష్ణారెడ్డి, కాటం రామేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ మద్దిలేటి, నియోజకవర్గంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు, అబిమానులు, ముఖ్యంగా పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనడం విశేషం.ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరగకుండా అత్మకూరు డిఎస్పీ శ్రీనివాసరావు అధ్వర్యంలో భారీ పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేశారు.నందికొట్కూరు సిఐ విజయభాస్కర్, రూరల్ సిఐ సుధాకరెడ్డి, ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున, మిడుతూరు ఎస్ఐ మారుతీ శంకర్, బ్రహ్మణకొట్కూరు ఎస్ఐ ఓబులేసు, బంగ్లా ఎస్ఐ వెంకటసుబ్బయ్య, నందికొట్కూరు ఎస్ఐ వెంకటరమణ, 120మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.
పగిడ్యాలలో మంత్రి రోజ, శాప్ చైర్మెన్ బైరెడ్డికి ప్రజలు ఘనస్వాగతం
(మొదటి పేజీ తరువాయి) : నియోజకవర్గంలో అదరాభిమానాలు చూపిస్తున్న ప్రజలుకు అభినందనలను వారికి ఎల్లప్పుడు రుణపడివుంటానన్నారు. అగస్టునెల రెండవవారంలో 50వేలమందితో జిల్లాలోని ఎంఎల్ఏలు, మంత్రులతో బహిరంగసభను నిర్వహిస్తామనీ చెప్పడంతో ప్రజలు హర్షద్వానాలు చేశారు.కార్యక్రమాన్ని విజవంతంచేసిన జెడ్పీటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, ఎంపిపి మద్ల మల్లేశ్వరి, సర్పంచ్ పెరుమాల శేషన్నకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జెడ్పీపాఠశాలలో విద్యార్థులు మంత్రి రోజ, శాప్‌చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డికి పూలవర్షంతో ఘనస్వాగతం పలికారు. అదేవిధంగా ఇండోర్ స్టేడియం వద్ద ఆర్‌డిఓ దాసు, తహశీల్దార్‌లు భారతి,ఎంపిడిఓ బివి.రమణ, నందికొట్కూరు తహశీల్దార్ రాజశేఖర్‌బాబు వైకాపా నాయకులు బొకే అందజేశారు. భాజాభజంత్రీలతో పురోహితులు పూర్ణాహుతితో స్వాగతం పలికారు. ఇండోస్టేడియంలో జ్యోతి ప్రజ్వలనం చేసి మంత్రి రోజ, శాప్ చైర్మెన్ సిద్ధార్థరెడ్డి, ఎంపి పోచా బ్రహ్మనందరెడ్డి, జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, మాజీ జెడ్పీటీసి పుల్యాల నాగిరెడ్డి, ఉపాధ్యక్షురాలు పల్లె అరుణమ్మ, సర్పంచ్ పెరుమాల శేషన్న,ఆర్‌సిరెడ్డి కళాశాల కరస్పాండెంట్ పుల్యాల రామచంద్రారెడ్డి, నందికళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్, ఎంఈఓ సుభాన్,మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ సుజన, పాఠశాల హెచ్ఎం మదుసూధనరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు నియోజకవర్గం వైకాపా నాయకులు ఎక్కలదేవి చంద్రమౌళి, పల్లె సత్యనారాయణరెడ్డి, భూషిరెడ్డి వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరగకుండా ముందుజాగ్రత్తగా భారీపోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

పురోగతి లేని వారితో సమీక్షించండి

(మొదటి పేజీ తరువాయి) : చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లను ఆదేశించారు. ఓటీఎస్‌కి సంబంధించి ఎమ్మిగనూరు, ఆదోని మండలాల తహసిల్దార్ లాగిన్ లో పెండింగ్లో ఉన్న వాటిని త్వరితగతిన డిస్పోస్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత మండల తహసిల్దార్లను ఆదేశించారుజగనన్న సురక్షకు సంబంధించి సర్వేసెన్ జనరేట్ చేయడంలో కౌతాళం, క్రిష్ణగిరి మండలాలు చాలా వెనుకబడి ఉన్నారని సర్వేసెన్ జనరేట్ చేయడంలో పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత మండలాల ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా కౌతాళం మండలంలో వాలంటీర్ హౌస్ హోల్డ్ సర్వేలో కూడా తక్కువ శాతం ఉన్నారని, 33 శాతం మంది వాలంటీర్లు అసలు సర్వేనే మొదలు పెట్టలేదని వివిధ కారణాలు చెప్పి పనులలో ఆలస్యం చేయొద్దని సంబంధిత సర్వేని కూడా త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కౌతాళం ఎంపీడీవోని కలెక్టర్ ఆదేశించారు. సిస్టం డ్రాప్ ఔట్ పిల్లల సంఖ్యను ఎందుకు తగించలేకపోతున్నారని ఆదోని, ఎమ్మిగనూరు మండలాల విద్యాశాఖ అధికారులను ఆరా తీశారు. ఎమ్మిగనూరు మండల విద్యాశాఖ అధికారి స్పందిస్తూ ప్రైవేట్ పాఠశాలలు కో-ఆపరేట్ చేయడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా అటువంటి ప్రైవేట్ పాఠశాలలు ఎవరైనా కోపరేట్ చేయకుంటే వారికి నోటీసులు ఇవ్వాలని సర్వ శిక్ష అభియాన్ పిఒ ని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ఆదివారం నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత మండల విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్‌లో హౌసింగ్ పీడీ వెంకట నారాయణ, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, సర్వ శిక్ష అభియాన్ పిఒ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

ఆస్పరి,జూలై 15,ప్రభాతవార్త

దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిన్న సంజన్న,ఎంఎస్‌పి మండల కన్వినర్ రామాంజనేయులు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని వలగొండ గ్రామంలో దళితుడైన చిన్న అంజినయ్య, శ్రావణిలపై అదే గ్రామానికి చెందిన రాజేంద్ర,శివ,లక్ష్మణరావులు కలిసి దాడి చేయడంతో శనివారం ఆసుపత్రిలో ఉన్న చిన్న అంజినయ్య,శ్రావణిలను ఎమ్మార్పీఎస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో దళితులపై దాడులు అధికమయ్యాయన్నారు. దాడికి పాల్పడిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో దళితులకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కోదండరాముడు,బతుకన్న,రంగన్న తదితరులున్నారు.

రీసర్వే పనులు త్వరిత గతిన పూర్తిచేయండి

-తహశీల్దార్ రాజేశ్వరి

వెల్దుర్తి,జులై15,ప్రభాతవార్త : భూముల రీసర్వే పనులు త్వరిత గతిన పూర్తిచేయండని మండల తహశీల్దార్ రాజేశ్వరి అన్నారు.మండలంలోని కలుగోట్ల గ్రామంలో భూముల రీసర్వేపై శనివారం తహశీల్దార్ విఆర్వోలు,సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రీసర్వే ఎలా పూర్తిచేయాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు.మండలంలోని పుల్లగుమ్మి,కలుగోట్ల,బుక్కాపురం గ్రామాలకు సంబంధించిన పొలాల్లో భూముల రీసర్వే జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రీసర్వే డిటిలు దీపిక,వెంకటేశ్వర్లు విఆర్వోలు బి.వి.రమణారెడ్డి,ఉమ్మన్న,సురేష్,కెకె మద్దిలేటి,ప్రసాద్‌బాబు,వాణి,జయేంద్ర, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికై ఐక్యంగా పోరాడుదాం

ఆదోనిలీగల్, జూలై15, ప్రభాతవార్త ;

ఆదోని డివిజన్, కర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధికై పోరాడాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు ప్రభాకర్‌రెడ్డి, ఆర్‌సీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి, సీపీఐ జిల్లా సమితి కార్యదర్శివర్గ సభ్యులు అజయ్‌బాబు, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దేవిశెట్టిప్రకాష్, నీలకంఠప్ప, సీపీఐఎంఎల్ (న్యూడెమోక్రసీ) జిల్లా నాయకులు మల్లికార్జున, ఆర్యవైశ్య మాజీ అధ్యక్షులు ఎన్‌ఆర్‌ఐ నగేష్‌కాకుబల్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌జీవోస్ హోమ్‌లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఆదోని నుంచి కర్నూలు వరకు చేపట్టే మహా పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి అతిరథ మహారథులు రాజకీయంగా అత్యున్నత పదవులైన ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, రాష్ట్రానికి ముఖ్యమంత్రులుగా ఇలా ఎన్నో ఉన్నత పదవులు అలంకరించారన్నారు. అయినా జిల్లాను అభివృద్ధి పరచడంలో విఫలమయ్యారన్నారు. జిల్లాలో సాగునీరు, పారిశ్రామికరంగం, విద్యలో వెనుకబాటుతనంతో చైతన్యం లేకపోయిందన్నారు. సహజ వనరులు ఎన్ని ఉన్నా పాలకుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధిలో మన జిల్లా అట్టడుగన ఉందని వాపోయారు. కర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధికై సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్రకు సంఘీభావంగా ఉంటామని వామపక్ష పార్టీల నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, ఆమ్ ఆద్మి పార్టీ ఇన్‌చార్జి నాగరాజు, టీడీపీ నాయకులు మల్లికార్జున, బీఎస్‌పీ పార్టీ నాయకులు రామలింగ, హోమియోపతి వైద్యులు సోమశేఖర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు షాబీర్‌బాషా, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి నాగరాజు, పీడీఎస్ఓ నాయకులు తిరుమలేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, బీడీఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు రమేష్, పీడీఎస్ డివిజన్ కార్యదర్శి అఖండ, డీఎస్ఎఫ్ కార్యదర్శి ఉదయ్, జైభీమ్ యూత్ నాయకులు కుమార్, పీడబ్ల్యూ మహిళా నాయకురాలు మణెమ్మ, లలిత కళాసమితి నాయకులు శంకర్‌రావు, సీపీఐ పట్టణ మండల కార్యదర్శులు సుదర్శన్, రాజు, సీపీఎం జిల్లా నాయకులు రాధాకిష్ణ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి లింగన్న, సీఐటీయూ పట్టణ, మండల నాయకులు తిప్పన్న, వీరారెడ్డి, వ్యవ సాయ కార్మిక సంఘం నాయకులు రామాంజనేయులు, కేవీపీఎస్ నాయకులు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బడుగు జీవుల బాగుకోసమే నూతన పార్టీ ఆవిర్భావం

- అరాచక పాలనపై పోరుబాటే ధ్యేయం

పత్తికొండ,జూలై 15,ప్రభాతవార్త : రాష్ట్రంలో బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం,అన్నదాతల బాగుకై నూతన పార్టీని ఆవిర్భవించాలన్న ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజలకు బంగారు భవితను అందించాలన్న దిశగా నూతన పార్టీ ఆవిర్భవింపచేస్తున్నట్లు రాచ కొలుట్లయ్య యాదవ్ తెలిపారు. శనివారం స్థానిక సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి రాజానరేష్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బోడే రామచంద్ర యాదవ్ నేతృత్వంలో ఆవిష్కరించబోతున్న రాష్ట్ర నూతన పార్టీ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని బడుగు జీవులు భుక్తి కోసమై ఇతర రాష్ట్రాల పంచన చేరాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దోపిడి నేతలపై బడుగు,బలహీన వర్గాలు తిరగబడితే తప్ప రాష్ట్ర ప్రజల భవితకు భద్రత లేదన్నారు. ఈ నూతన శక ఆరంభోత్సవానికి రాష్ట్రంలో డైనమిక్ వంటి లీడర్ తయారయ్యాడని ఆయనే బోడి రామచంద్ర యాదవ్ అన్నారు. ఆయన నేతృత్వంలో రాష్ట్రంలో నూతన పార్టీ ఆవిష్కరించబడుతుందన్నారు. రాష్ట్ర ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రామచంద్ర యాదవ్ పార్టీని స్థాపించబో తున్నారన్నారు. ఐక్యతే ఆయుధంగా అగ్రవర్ణాలపై పోరుబాటకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నెల 23న గుంటూరులో ప్రజాచైతన్య వేదికను ఏర్పాటు చేశారని ఈ భారీ ప్రజా సింహగర్జన బహిరంగ సభకు ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు ఉరుకుందు యాదవ్,కోటేశ్వర యాదవ్,మహేష్ యాదవ్,రాజేష్ యాదవ్,మునిస్వామి పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా ఉంటా -ఎమ్మెల్యే

వెలుగోడు,జూలై 15,ప్రభాతవార్త:

నియోజకవర్గంలో మత్స్యకారులకు ఎప్పుడు అండగా ఉంటానని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణ °రెడ్డి అన్నారు. శనివారం వెలుగోడు మండలంలోని దాదాపు 100 మత్స్య కారుల కుటుంబాలు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డికి పుష్పగుచ్చాలు అందజేసి మర్యాద పూర్వకంగా కలిసి ఏ సమస్య వచ్చిన ఎమ్మెల్యే స్పందించి పరిష్కరిస్తూ మాకు అండగా ఉంటారని వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ వేల్పుల జైపాల్, రైతు సంఘం అధ్యక్షులు వెంకటరమణ, రాంమోహన్‌రెడ్డి, బాష తదితరులు పాల్గొన్నారు.

గోరుకల్లు రిజర్వాయర్ పటిష్టతకు తక్షణమే యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి

నంద్యాల విద్య,జూలై 15,ప్రభాతవార్త: అన్నమయ్య, అలగనూరు ప్రాజెక్టుల పరిస్థితి గోరుకల్లు రిజర్వాయర్‌కు రాకుండా వెంటనే పటిష్టతకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని రాయలసీమ సాగు నీటి సమితి ఉపాధ్యాక్షులు వై.యన్.రెడ్డి,ఏరువ రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నంద్యాల జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్.బి.సి.డిప్యూటి సూపరిన్‌డెంట్ రాజేంద్రప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు వర్షాలంకు ముందే పూర్తి చేయాల్సిన నిర్వహణ పనులలో తాత్సారం చేయడం వలన లక్షలాది ప్రజల జీవన సాంఘీక ఆర్థిక పరిస్థితితులపై తీవ్రమైన వ్యతిరేక ప్రభావం ఉంటుందని వారు ఆంధోళన వ్యక్తం చేశారు. గోరుకల్లు రిజర్వాయర్ బలహీన కట్టల పరిస్థితిపై గతంఒ. రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డి సాగునీటి శాఖ అధికారుల దృష్టికి తీసుకొచ్చారన్న విషయాన్ని వారు గుర్తు చేస్తు రిజర్వాయర్ భద్రతకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపడుతుందని అధికారులు హామీ ఇచ్చారన్నారు. కానీ గోరుకల్లు రిజర్వాయర్ మట్టి కట్టల ప్రస్తుత పరిస్థితి రైతాంగం వెన్నులో వణుకు పపుట్టిస్తున్నదని వారు తెలిపారు. రిజ్వాయర్ నిర్వహణ సక్రమంగా నిర్వహించని పక్షంలో జరిగే నష్టాలపై రాయలసీమ వాసులకు ప్రత్యక్ష అనుభము అవగాహన ఉందని వారు పేర్కొంటూ రిజర్వాయర్ నిర్వహణ సరిగా లేక పోవడం వలన కుంగిపోయిన అలగనూరు రిజర్వాయర్ వలన పసుపక్ష్యాదులతో పాటు మనుసులకు త్రాగు నీరు, అరుతడి పైర్లకు నీరు లభించక పోవడంతో ఉండే సామాజిక, సాంఘిక ఉపాధి, ఆర్థి ఇబ్బందులను ఐదు సంవత్సరాలుగా రైతులు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సంక్షేమ కార్యరకమాలతో పాటు ప్రాజెకుటల అభివృద్ధి నిర్వహణ కర్యక్రమాలు చేపట్టక పోతే సంక్షోభమే చివరికి మిగులుతుందని పాలకులు గమనించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి కారయవర్గ సభ్యులు భాస్కర్‌రెడ్డి, పట్నం రాముడు, ఏరువ రామిరెడ్డి, కొమ్మా శ్రీహరి, రాఘవేంద్రగౌడ్, నిట్టూరు సుధాకరావు తదితరులు పాల్గొనా న్నారు.

రెండవ విడత ప్రవేశమునకు ఆన్‌లైన్ దరఖాస్తు

కర్నూలు విద్య,జూలై 15,ప్రభాతవార్త: 2023-24 విద్యా సంవత్సరమునకు గాను జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఐ టి ఐల యందు రెండవ విడత ప్రవేశం కొరకు ప్రభుత్వం వారు ఉత్తర్వులు జారీ చేశారని కనుక ఆసక్తి కలిగిన విద్యార్థినీ విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా వెబ్‌సైట్ ఐటిఐ ఏపి గవర్నమెంట్ ఇన్ నందు దరఖాస్తులు చేసుకోవాలని రాష్ట్ర అసోసియేట్ ప్రసిడెంట్ దామోదర చౌదరి, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ఆదినారాయణ సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు లేదా ఇంటర్, డిగ్రీ పాసైన లేదా ఫెయిల్ అయిన అభ్యర్థులు అర్హులని దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ 31.07.2023. మహిళా అభ్యర్థులకు ప్రతి ట్రేడ్ నందు 33 శాతం రిజర్వేషన్ కలదని, పూర్తి వివరాలకు తమ సమీప ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఐ టి ఐ ల యందు సంప్రధించాలన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

గ్రామ సచివాలయాల్లో ప్రతిరోజూ స్పందన కార్యక్రమం

గడివేముల, జూలై15, ప్రభాతవార్త ; మండలంలోని 14 సచివాలయాల్లో ప్రతిరోజూ మండలంలోని 14 సచివాలయాల్లో ప్రతిరోజూ మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహించబడుతుందని ఎంపీడీ శివమల్లేశ్వరప్ప శనివారం విలేకరులకు తెలిపారు. ఈ స్పందన కార్యక్రమంలో అన్ని విభాగాలకు సంబంధించిన సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా పాల్గొనవలెనని, ఎవరికి మినహాయింపులేదన్నారు. అదేవిధంగా అన్ని రకాల అర్జీలు ఈ స్పందన కార్యక్రమం సందర్భంగా స్వీకరించడం జరుగుతుందన్నారు. కాబట్టి ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

సేవలను ప్రజలకు అందించడానికే జగనన్న సురక్ష

52-బసాపురం(మంత్రాలయం),జూలై 15,ప్రభాతవార్త: ప్రభుత్వ సేవలను ప్రలజకు అందించడానికే జగనన్న ఎసురక్షయ కార్యక్రమం చేపట్టినట్లు వైసిపి మండల ఇ ంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని 52-బసాపురం,రాంపురం గ్రామాల్లో నిర్వహించిన జగనన ్న సురక్ష కార్యక్రమంలోఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పదకొండు రకాల సేవలను ఈ కార్యక్రమంలో ఉచితంగా పొందవచ్చని తెలిపారు.గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలన్నారు.ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డితో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేశారు.అనంతరం దృవపత్రాలను ప్రజలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మికాంత్‌రెడ్డి,సర్పంచ్ రాఘవరెడ్డి,తహశిల్దార్ చంద్రశేఖర్, రాఘవేంద్రాచారి, ఎంపిడిఓ మణిమంజరి,ఏఈఓ నరసింహులు,ఏపిఎం జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకులకు పెద్దపీఠ వేసిన ముఖ్యమంత్రి జగన్

- మంత్రి గుమ్మనూరు జయరాం

ఆలూరు,జూలై 15,ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాల్మీకులకు పెద్దపీఠ వేశారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఇటీవల నియమితులైన రాష్ట్ర వాల్మీకి/బోయ కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర మంత్రి గుమ్మనూరు జయరాంను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు. తన ఎంపికకు కృషి చేసినందుకు రాష్ట్ర వాల్

సచివాలయాల్లోనే స్పందన

చాగలమర్రి,జూలై15,ప్రభాతవార్త: మండలంలోని ఆయా సచివాలయాల్లో ప్రతి సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో మహబూబ్ దౌలా తెలిపారు.శనివారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలని ఆయా సచివాలయాల్లో ప్రతి సోమవారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5 గంటలకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి వ్యయప్రయాసలతో జిల్లా కేంద్రానికి వెళ్లకుండా వారి వారి సచివాలయాల్లోనే తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు.స్పందనలో సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలకు రశీదులు ఇవ్వడంతోపాటు సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

బీమా తక్షణ సహాయం పంపిణీ

చాగలమర్రి,జూలై15,ప్రభాతవార్త: మండలంలోని డీవనిపెంట చెంచుగూడానికి చెందిన నారాయణ (36) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు.ఆ కుటుంబానికి వైఎస్సార్ బీమా కింద తక్షణ సహాయం డీవనిపెంట సర్పంచ్ బాలీశ్వరరెడ్డి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ వైఎస్సార్ బీమా చేసిన వారు సహజ మరణం పొందితే రూ.లక్ష ప్రభుత్వం అందజేస్తుందన్నారు.ఇందులో భాగంగా తక్షణ ఆర్థిక సహాయం కింద రూ.10వేలు మృతుడి భార్య లక్ష్మిదేవికి అందజేశామన్నారు.మిగితా మొత్తాన్ని ప్రభుత్వం వారి ఖాతాలో జమ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్యామలా,సచివాలయ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి,వెల్ఫేర్ తులసి,వీరయ్యలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

చాగలమర్రి,జూలై15,ప్రభాతవార్త: వర్షాకాలం ప్రారంభమవుతున్నందున గ్రామాల్లో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా నివారణ అధికారి కామేశ్వరరావు తెలిపారు.శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం వైద్య సిబ్బందితో కలిసి పట్టణంలోని 4వ వార్డులో పర్యటించి పారిశుద్ధ్యం పై ఇంటి యజమానులకు అవగాహన కల్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు వారి ఇళ్ల వద్ద నీటిని నిల్వ ఉంచుకోరాదన్నారు.పరిసరాలు అపరిశు భ్రంగా ఉంటే డెంగ్యూ,మలేరియా లాంటి ప్రమాదకరమైన వ్యాధుల బారినపడాల్సి వస్తుందన్నారు.అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారి శివచంద్రారెడ్డి,వైద్యాధికారి అంజలి,సూపర్‌వైజర్ రామలింగారెడ్డి,ఆరోగ్య,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయానికి రూ.50వేలు విరాళం

బనగానపల్లె,జూలై15,ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని టంగుటూరు గ్రామంలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయానికి వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి శనివారం రూ.50వేలు విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా విరాళం అందజేసిన గుండం శేషిరెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి శాలువతో సత్కరించారు.అనంతరం ఆలయ కమిటీ సభు ్యలు మాట్లాడుతూ గుండం శేషిరెడ్డి కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భార్గవిరెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి,భాస్కర్‌రెడ్డి,దాసి చంద్రశేఖర్‌రెడ్డి,బాలగంగాధర్‌రెడ్డి,నెమలి తిరుపంరెడ్డి,మహిపాల్‌రెడ్డి,ఖాతా వెంకటసుబ్బారెడ్డి,చీరాల వెంకటస్వామి,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

భర్త, అత్త, మామలపై కేసు నమోదు

- పోలీసుల సమక్షంలో అయ్యమ్మ అంత్యక్రియలు

ఆదోనిటౌన్, జూలై15, ప్రభాతవార్త ; ఆదోని పట్టణంలోని అమరావతినగర్‌లో నివాసముంటున్న వివాహిత అయ్యమ్మ (24) శుక్రవారం ఉరి వేసుకొని మృతిచెందిందని, అయ్యమ్మ మృతికి కారకులైన భర్త సుధాకర్, అత్త సువర్ణమ్మ, మామ యేసన్నలపై ఐపీసీ 306 కింద కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ సీఐ విక్రమసింహా శనివారం విలేకరులకు తెలిపారు. యేడాది క్రితం సుధాకర్‌కి కోసిగికి చెందిన అయ్యమ్మను ఇచ్చి వివాహం చేశారని, వివాహం జరిగినప్పటి నుంచి అత్తింటి వారు పెట్టిన శారీరక, మానసిక హింస, అనుమానం వ్యక్తం చేస్తూ సూటిపోటీ మాటలు అంటుండంతో తట్టుకోలేక శుక్రవారం అత్తగారి ఇంట్లోనే ఫ్యాన్‌కి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుందని చెప్పారు. మృతురాలి తల్లి కోసిగి గ్రామానికి చెందిన పక్కీరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త, అత్త, మామలపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. అయ్యమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి అంతిమ సంస్కారాలు కల్లుబావి శ్మశాన వాటికలో దగ్గరుండి పోలీసుల సమక్షంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

ఆదోనిటౌన్, జూలై15, ప్రభాతవార్త ; ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అఖండ, జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున కోరారు. ఈ మేరకు శనివారం ఆదోని పట్టణంలో పర్యటించిన రాష్ట్ర స్కూల్స్ ప్రిన్సి పాల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్‌కు వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే ఆర్ఓ ప్లాంటు ద్వారా విద్యార్థులకు మినరల్ వాటర్ అందిస్తామని చెప్పి ఆర్వో ప్లాంటును మూలన పడేశారన్నారు. తక్షణమే ఆ మినరల్ వాటర్ ప్లాంటు విద్యార్థులకు ఉపయోగపడేలా తిరిగి ప్రారంభించాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 50,677 పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. స్పందించిన ఆయన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ నాయకులు మహేష్, పవన్, నరేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలు తొలగించాలి

పత్తికొండ,జూలై15,ప్రభాతవార్త: పట్టణంలోని పాతశివాలయం రెడ్డిబావి వీధిలో ఆంజనేయస్వామి దేవాలయం గర్భగుడి పైన మైనార్టీ ముస్లింలు మదర్సాను అక్రమంగా కట్టారు.దాన్ని తొలగించాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు వీరరాజు,సోమన్న,కర్ణం నరేష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు రమేష్ బాబులు తహసీల్దార్ విష్ణుప్రసాద్‌కు శనివారం వినతిపత్రం సమర్పించారు.పవిత్రమైన ఆంజనేయస్వామి దేవాలయం పైన మైనార్టీలు మదర్సాను అక్రమంగా కట్టడం ఎంతవరకు సమంజమని ఎండోమెంట్ అధికారులు నిర్లక్ష్యం వల్లనే ఇలాంటి నిర్మాణాలు హిందు దేవాలయం దగ్గర ఇలాంటివి కట్టడం ప్రభుత్వం,ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్లనే అక్రమంగా కట్టారని వారు ఆరోపించారు.ఈ అక్రమ కట్టడాన్ని తొలగించి పర్మిషన్ ఇచ్చిన అధికారుల పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ అక్రమ కట్టడాన్ని తొలగించకపోతే జిల్లా వ్యాప్తంగా,రాష్ట్ర వ్యాప్తంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

బీపీ శేషారెడ్డి పేరును రాజకీయాల్లోకి లాగితే ప్రజలే తరిమి తరిమి కొడతారు

బేతంచెర్ల,జూలై15,ప్రభాతవార్త: బేతంచెర్లకు అన్ని రకాల మార్గదర్శిగా నిలిచినా బీపీ శేషారెడ్డి పేరును తెలుగుదేశం నాయకులు రాజకీయాల్లోకి లాగితే ప్రజలే తరిమితరిమి కొడతారని నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,వైసీపీ సీనియర్ నాయకులు బాబుల్‌రెడ్డిలు అన్నారు.శనివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు.బస్సు యాత్ర పేరుతో టీడీపీ పథకాలను వివరించేదిపోయి బేతంచెర్లకు ఖనిజ సంపదను కనిపెట్టి పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి మార్గదర్శిగా మారినా బీపీ శేషారెడ్డిని ఆయన మనువడు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పై విమర్శలు చేయడం పనిగా పెట్టుకోవడం తగదన్నారు.కేవలం వార్డుమెంబర్లు కూడా గెలవలేని వ్యక్తులు బీపీ శేషారెడ్డి లాంటి వ్యక్తిని విమర్శించే అర్హతలేదని వారన్నారు.శేషారెడ్డి హైస్కూల్‌ను బుగ్గన ప్రీతమ్‌రెడ్డి పేరుతో రిజిస్టర్ చేసి అమ్ముకోవడానికి సిద్దపడ్డారని సుబ్బారెడ్డి విమర్శించడం ఆయన అవగాహనరాహిత్యమని వారన్నారు.ఇప్పటి వరకు బేతంచెర్ల ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కిందనే శేషారెడ్డి హైస్కూల్‌తోపాటు కొట్టరెడ్డి కళ్యాణశాల,బుగ్గారెడ్డి రీడింగ్‌రూమ్ బేతంచెర్లలో ఉన్నాయని ట్రస్ట్ ఆస్తులను వ్యక్తుల పేరు మీద చేయడానికి ఎలాంటి అవకాశం ఉండదని వారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎయిడెడ్ స్కూళ్ల కోసం ఇచ్చిన జీవో 50లో ఇచ్చిన ఆప్షన్ల ప్రకారం ట్రస్ట్ ఒప్పుకోకపోవడం వల్లే ప్రభుత్వానికి ఆ పాఠశాలను అప్పజెప్పలేదన్న విషయాన్ని సహితం గుర్తించలేకపోవడం తగదన్నారు.పొదుపు మహిళల దగ్గర రూ.2వేలు వసూళ్లు చేశారన్న ఆరోపణలు పచ్చి అబద్దమని వారన్నారు.ఒక్క పొదుపు మహిళ దగ్గర అయినా రూ.100లు వసూళ్లు చేశామని నిరూపిస్తే నగర పంచాయతీ చైర్మన్‌గా రాజీనామా చేస్తానని నిరూపించలేకపోతే ధర్మవరం సుబ్బారెడ్డి ఇంటికే పరిమితమవుతాడా అని చలంరెడ్డి ఛాలెంజ్ విసిరారు.ఇక షాదిఖానా,పారు ్కకు శేషారెడ్డి పేరు పెట్టడం పై టీడీపీ నాయకులు విమర్శలు చేయడం వారి అజ్ఞానానికి నిదర్శనమన్నారు.మండలంలో ఎన్నో రకాల అభివృద్ధికి 1955 నుండే శేషారెడ్డి పునాదులు వేయడం జరిగిందని అలాంటి వ్యక్తి పేరును ఏవైనా సంస్థలకు పెడితే దానిని విమర్శించడం తగదన్నారు.ఇక మీదట బేతంచెర్లలో జరిగే ప్రతి అభివృద్ధి పనికి శేషారెడ్డి పేరునే పెడతామని చలంరెడ్డి ఉద్ఘాటించారు.బుగ్గన ప్రసన్న లక్ష్మి తన డబ్బులతోపాటు మంది డబ్బులతో మద్దిలేటిస్వామి క్షేత్రంలో కట్టిన అన్నదానసత్రానికి డాక్టర్ శంకర్‌రెడ్డి పేరు పెట్టలేదా అది ప్రజల సొమ్ము కాదా ఆయన వారన్నారు.కాలక్రమేణా ఆలయ అభివృద్ధిలో భాగంగా కార్యనిర్వహణాధికారి సత్రాన్ని దేవాలయానికి స్వాధీనం చేసుకుంటే దానిని ఆర్థిక మంత్రి బుగ్గనకు అంటగట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.దేశంలోనే అతి పెద్దదైనా కాశీ నుండి కన్యాకుమారి జాతీయ రహదారిని కర్నూలు నుండి కడపకు ఉన్న జాతీయ రహదారిని కలుపుతూ బేతంచెర్ల మీదుగా జాతీయ రహదారిని తెస్తే దాని పై కూడా విమర్శలు చేయడం టీడీపీ నాయకులకే చెల్లిందన్నారు.రహదారులు అభివృద్ధికి చిహ్నాలన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.కేవలం స్థానిక నాయకులు రాసిచ్చే చీటీలను తీసుకుని చదివే రాష్ట్రంలో జనసేన అధినేత,టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిలతోపాటు నియోజకవర్గంలో సుబ్బారెడ్డి ఎలాంటి అవగాహన లేకుండా మాట్లాడుతూ ప్రజల్లో వారి స్థాయిని వారే దిగజార్చుకుంటున్నారన్నారు.ఈ ముగ్గురిలో ఇప్పటి వరకు ఒక్క వార్డుమెంబర్‌గా గెలిచినా దాఖలాలు కూడా లేవని మీరా బుగ్గన గురించి మాట్లాడేవారా అని ఆయన ఎద్దేవా చేశారు.బలపాలపల్లె వైసీపీ నాయకుడు మాట్లాడుతూ తన భార్య సర్పంచ్ ఎన్నికల్లో పోలీసు అండదండలతో గెలిచిందని పోలూరు రాఘవరెడ్డి చేసిన ఆరోపణలు సరికాదన్నారు.రాఘవరెడ్డితోపాటు అతని కుటుంబ సభ్యులందరూ పోలింగ్ బూత్‌ల్లోనే కూర్చొని అన్ని రకాల ప్రయత్నాలు చేయడం జరిగిందని ప్రజాభిమానంతో ఆర్థిక మంత్రి రాజేంద్రనాథ్‌రెడ్డి సహకారంతో 252 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం జరిగిందన్నారు.నేటికి రాజీనామాకు సిద్దంగా ఉన్నానని తిరిగి ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్దమా అని ఛాలెంజ్ విసిరారు.ఇకనైనా టీడీపీ నాయకులు అవగాహనతో మాట్లాడాలని లేదంటే ప్రజలే తరిమితరిమి కొడతారని వారు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ముర్తుజావలి,ఖాజా హుస్సేన్,గూని నాగరాజు,మురళీకృష్ణ,తిరుమలేశ్వరరెడ్డి,పలువురు నాయకులు ఉన్నారు.

కూలిన వృక్షం..తప్పిన ప్రమాదం..!

ఆదోని,జూలై 15,ప్రభాతవార్త : పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ఎండిపోయి చెదలు పట్టిన వృక్షం నేలకూలి పెనుప్రమాదం తప్పింది. నిత్యం తహశీల్దార్ కార్యాలయానికి వేలమంది ప్రజలు పనుల కొరకో..అధికారులు అందుబాటులో లేకనో..పడిగాపులు కాస్తూ వేచి నిరీక్షిస్తుంటారు. యధావిధిగా శనివారం సాయంత్రం తహశీల్దార్ పనుల నిమిత్ ్తం వచ్చిన ప్రజలకు పెద్ద ప్రమాదం తప్పి ద్విచక్ర వాహనాలపై వృక్షం పడింది. ఎన్నో నెలలుగా తహశీల్దార్ కార్యాలయం ముందు ఎండిపోయి,చెదలుపట్టి కూలడానికి సిద్దంగా ఉన్న చెట్టును అధికారులు గమనించకుండ నిర్లక్ష్యంగా వదిలేశారు. చిన్నగాలికే చెట్టు కూలి నేలకొరిగింది. చెట్టు పడడంతో అక్కడ ఉన్న ప్రజలు గుండెలు అరచేతిలో పెట్టుకుని పరుగులు తీశారు. అధికారులు ప్రభుత్వ కార్యాలయాల దగ్గర ఇలా ఎండిపోయిన వృక్షాలను గమనించి వాటిని తొలగించి ప్రజల ప్రాణాలను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

రైతు ఉత్పత్తిదారుల వ్యవసాయ సహకార సంఘాల బలోపేతానికి కృషి

పత్తికొండ,జూలై 15,ప్రభాతవార్త : కేంద్రప్రభుత్వం రైతు ఉత్పత్తిదారుల వ్యవసాయ సహకార సంఘాల బలోపేతానికి కృషి చేస్తుందని ఎన్‌సిడిసి రీజినల్ డైరెక్టర్ దువాసి వంశీకృష్ణ, ఎఫ్‌పిఒ చైర్మన్ కృష్ణనాయక్,సిఈఒ మునిస్వామి,అకౌంటెంట్ రమణనాయక్‌లు అన్నారు. కేంద్ర సహకార మంత్రి శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14న కేంద్ర హోం శాఖ,సహకార మంత్రి అమిత్ షా చేతుల మీదుగా ఢిల్లీలో ఒకరోజు మెగా కాంక్లేవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమ్మేళనంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి ఎఫ్‌పిఒ చైర్మన్‌లు,సిఈఒలు,సిబిబిఒ ప్రతినిధులు,శాస్త్ర సాంకేతిక నిపుణులు(కెవికె బనవాసి,కర్నూలు జిల్లా),వ్యవసాయ ఆధారిత మార్కెటింగ్ మేనేజర్‌లు పాల్గొన్నారు. మా సేవాలల్ రైతు ఉత్పత్తిదారుల సహకారం సంఘం నుండి పత్తికొండ మండలం పెండ్లి మంతాండా గ్రామం నుండి 750మంది రైతులు, సభ్యులు వున్నారు. ఎన్‌సిడిసి వారి ఆర్థిక సహకారంతో మరియు కెవికె బనవాసి వారి సాంకేతిక పరిజ ్ఞానంతో ఈ సంఘం నడుస్తుంది. ఎన్‌సిడిసి రీజినల్ డైరెక్టర్ దువాసి వంశీకృష్ణ, ఎఫ్‌పిఒ చైర్మన్ కృష్ణనాయక్,సిఈఒ మునిస్వామి,అకౌంటెంట్ రమణనాయక్‌లు పాల్గొన్నారు. దేశంలోని అన్ని రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాలకు కేంద్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు.

మా ప్లాట్లు మాకు చూపించండి సారూ...

- కబ్జాకు గురికాకుండా చూడాలని వినతి

కౌతాళం, జూలై15, ప్రభాతవార్త ; స్థలాలు కబ్జాకు గురికాకుండా చూడాలని, మా ప్లాట్లు మాకు చూపించి ఇవ్వాలని ఎరిగేరి గ్రామస్తులు డిప్యూటీ తహసీ ల్దార్ రమేష్‌రెడ్డికి శనివారం విన్నవించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మండలంలోని ఎరిగేరి గ్రామంలోని సర్వేనంబర్ 253లోని 9.6 ఎకరాల్లో 2006 సంవత్సరంలో దాదాపు 300 మందికి ఒక్కొక్కరికి 0.165 సెంట్ల ప్రకారం పట్టాలు అందించడం జరిగిందన్నారు. కొన్ని ఆర్థికపరమైన ఇబ్బందుల వల్ల రెవెన్యూ అధికారులు మా స్థలాలను మాకు చూపించ లేకపోయారన్నారు. దీంతో తాము అక్కడ ఇళ్లు నిర్మించుకోలేకపోయామని చెప్పారు. ఆ స్థలంలో అధికార పార్టీ నాయకుల అండతో కొంతమంది ప్రయివేట్ వ్యక్తులు వచ్చి ప్రొక్లెయిన్‌తో చదును చేసి ప్లాట్లు వేసి అమ్మకానికి పెట్టాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలకు సంబంధించిన స్థలాలు కబ్జాకు గురికాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి రామలింగ, ఎరిగేరి బసవరాజు, కోళ్లఫారం శ్రీరాములు, రమేష్, అంజి, వడ్డే రంగస్వామి, రమేష్, వీరేష్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

సురక్షతో సులభంగా ధృవపత్రాలు

చాగలమర్రి,జూలై15,ప్రభాతవార్త: ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలు సులభంగా ధృవపత్రాలు పొందవచ్చునని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తులశమ్మ తెలిపారు.శనివారం చాగలమర్రి పట్టణంలోని 2వ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 137 మందికి వివిధ రకాల ధృవీకరణ పత్రాలను సర్పంచ్,అధికారులు అందజేశారు. ఏమైనా సమస్యలు తెలియజేసి ఉంటే త్వరలో ఆ సమస్యలు పరిష్కరమయ్యేలా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో మహబూబ్ దౌలా,డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్,ఎంఈవో న్యాంతుల్లా, ఏవో రంగనేతాజీ,మండల పశువైద్యాధికారి సాయిబాబా,ఏఈలు జగ్గయ్య,సలీం,కొండారెడ్డి,ఈవోఆర్డీ సుదర్శన్‌రావు,ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుశీల,సచివాలయ సిబ ్బంది పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

- మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్పందన కార్యక్రమం చేపట్టాలి ; ఎంపీడీఓ

మిడుతూరు, జూలై15, ప్రభాతవార్త ; జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మిడుతూరు మండలంలోని సచివాలయ అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ఎంపీడీఓ జి.ఎన్.ఎస్.రెడ్డి సూచించారు. ఈ మేరకు శనివారం ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రతిరోజూ తప్పనిసరిగా మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్పందన ఆకర్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఆ సమయంలో సచివాలయ సిబ్బంది అందరూ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. స్పందన రిజిస్టర్, స్పందన అటెండెన్స్ రిజిస్టర్, స్పందన గ్రీవెన్స్ రిజిస్టర్ ఏర్పాటు చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ తప్పనిసరిగా యూనిఫం ధరించి కార్యాలయంలో హాజరుకావాలన్నారు. ఈనెల 17వ తేదీన గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శి లేదా డిజిటల్ అసిస్టెంట్‌కు స్పందన కార్యరకమంకు సంబంధించి జూమ్ లింకును ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ లింకు ద్వారా సచివాలయంలో ఒక్క లాగిన్ ద్వారా మాత్రమే సచివాలయ సిబ్బంది అందరూ ప్రతి సోమవారం ఉదయం 10;30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు స్పందన కార్యక్రమంలో కచ్చితంగా పాల్గొనాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

28న చేపట్టే ఛలో ఢిల్లీని జయప్రదం చేయండి

ఆదోనిటౌన్, జూలై15, ప్రభాతవార్త ; రాయలసీమ సమస్యల పరిష్కారానికై ఈనెల 28వ తేదీన చేపట్టే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ, ఖాజా పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఆదోనిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఆర్ఏపీఎఫ్, రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన చేపట్టే ఛలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలని, కృష్ణ నదిపై సంగమేశ్వరం దగ్గర తీగల వంతెనకు బదులుగా బ్రిడ్జి కమ్ బ్యారేజీని నిర్మించాలని, కర్ణాటక ఆక్రమంగా నిర్మిస్తున్న అప్పర్ భద్ర ప్రాజెక్టును నిలుపుదల చేయాలని, ఈ ప్రాజెక్టు వల్ల రాయలసీమ ఎడారిగా మారే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌డీఎస్, వేదావతి ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని, కర్నూలులో కృష్ణానది యాజమాన్య బోర్డును ఏర్పాటు చేయాలని, ఎల్ఎల్సీ, హెచ్ఎల్సీ కాలువలను స్థిరీకరించి చివరి ఆయకట్టు వరకు నీరు అందించాన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, వెంకటరాముడు, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

'పెద్ద ఎత్తున నాటుసారా స్వాధీనం ..'

:- అసాంఘీక కార్యకలాపాలపై నిఘా - ఎస్ఐ రమేష్‌రెడ్డి

కొలిమిగుండ్ల, జులై 15, ప్రభాతవార్త : మండలంలోని వివిధ గ్రామాల్లో నాటుసారా విక్రయాలపై దాడులు నిర్వహించిన ఎస్ఐ రమేష్‌రెడ్డి శనివారం పెద్ద ఎత్తున నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ రమేష్‌రెడ్డి తెలిపిన వివరాలమేరకు మండలంలోని పెట్నికోట గ్రామ సమీపంలో నాటుసారా తరలిస్తున్న కొండమనాయినిపల్లె గ్రామానికి చెందిన పెనుగొండ రమేష్, బయన్న, ఓబన్న, ఎర్రగుడి గంగరాజు, తోక నాగరాజు అనే వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుండి 120లీటర్ల నాటుసారా స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. మరోవైపు బెలుం గ్రామ సమీపంలో సారా విక్రయిస్తున్న బోయ నరసింహు డు, గంగాధర్ అనే వ్యక్తులను అదుపులోకి తీసుకొని 80లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నాటుసారా విక్రయాలపై ప్రత్యేక నిఘా వుంచామని, అసాంఘీక కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్‌రెడ్డి హెచ్చరించారు.

'కాలనీలు కాదు గ్రామాలే నిర్మిస్తున్నాం - జడ్పీచైర్మేన్'

కొలిమిగుండ్ల, జులై 15, ప్రభాతవార్త : ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఇళ్ల నిర్మాణాల ద్వారా కాలనీలు కాదని ఏకంగా గ్రామాల నిర్మాణాలే జరుగుతున్నాయని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పెర్కొన్నారు. శనివారం మండలకేంద్రమైన కొలిమిగుండ్లలోని జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను హౌసింగ్ పిడి బాస్కరనాయుడు, తహశీల్దార్ ధోనీ ఆల్‌ఫ్రైడ్, ఎంపిడిఒ ప్రసాదరెడ్డితో కలిసి జడ్పీచైర్మేన్ ఎర్రబోతుల పరిశీలించారు. అనంతరం కనకాద్రిపల్లెలో జరిగిన జగనన్న సురక్షా కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్వీరెడ్డి, సత్యాల్‌రెడ్డి, సర్పంచ్‌లు, మొలక రాజారెడ్డి, మహేశ్వరరెడ్డి, గుర్వీరెడ్డి, మాజీ ఎంపిపి జయరామక్రిష్ణ, కనకాద్రిపల్లె చంద్రశేఖరరెడ్డి, చెక్కా వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల్లో దొంగలు పడ్డారు..
ఫిర్యాదుకై సర్పంచ్‌లు తరలిరండి

- ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు

బేతంచెర్ల,జూలై15,ప్రభాతవార్త: గ్రామ పంచాయతీల్లో రూ.8600కోట్లను కాజేసినా దొంగల పై సోమవారం కర్నూలు ఎస్పీకి స్పందనలో ఫిర్యాదు చేసేందుకు ఉమ్మడి జిల్లాల్లోని సర్పంచ్‌లు తరలిరావాలని ఉమ్మడి కర్నూలు జిల్లా సర ్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కె.శ్రీనివాసుల యాదవ్ శనివారం పిలుపునిచ్చారు.గ్రామ పంచాయతీలకు కేటాయించిన రూ.8600కోట్లను సైబర్ నేరగాళ్లు దొంగిలించారని సంబంధిత వ్యక్తుల పై చర్యలు తీసుకుని తిరిగి పంచాయతీలకు జమ చేసేలా చూడాలని కోరుతూ స్పందనలో ఇచ్చే ఫిర్యా

" పేద విద్యార్థుల ఉన్నత చదువులకు అడుగులు .."

:- కొలిమిగుండ్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు చర్యలు

:- ఎమ్మెల్యే కాటసాని, జడ్పీచైర్మేన్ చొరవతో కల సాకారం

:- సిఎం జగన్‌కు పలుమార్లు విన్నవించడంతో అనుమతి

:- అన్నీ అనుకున్నట్లు జరిగితే వచ్చే ఏడాది క్లాసులు ప్రారంభం

:- సంజామల, అవుకు మండల విద్యార్థులకు అనుకూలం

:- హర్షం వ్యక్తం చేస్తున్న పేద విద్యార్థులు, తల్లిదండ్రులు

కొలిమిగుండ్ల, జులై 15, ప్రభాతవార్త : గ్రామీణ పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఎట్టకేలకు అడుగులు పడ్డాయి. కొలిమిగుండ్ల మండల ప్రజల చిరకాల స్వప్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనుమతి మంజూరు చేయడంతో మండల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సుదీర్ఘ ప్రయత్నానికి, జడ్పీచైర్మేన్ పట్టుదల తోడవడంతో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు మార్గం సుగమమయ్యింది. జిల్లా సరిహద్దు ప్రాంతంలో వున్న కొలిమిగుండ్ల మండలంలో కార్మికులు, పేద వర్గాలు అధికంగా నివసిస్తుండటంతో, పేద విద్యార్థులే ఎక్కువగా వున్నారు. వీరు డీగ్రీ చదవుకోలంటే ఇటు జిల్లాలోని బనగానపల్లె, లేదా అటు అనంతపురం జిల్లాలోని తాడిపత్రికి సుదీర్ఘ ప్రయాణం చేసి చదుకోవాల్సిన పరిస్థితి వుంది. దీంతో అత్యధిక మంది పేద విద్యార్థులు 10వ తరగతి, ఇంటర్ మీడియట్ తోనే విద్యను ఆపి వేసే పరిస్థితులు నెలకొన్నాయి. కొంత మంది మధ్య తరగతి, ఆర్థిక స్థోమత కలిగిన కటుంబాలు కార్పోరేట్ కళాశాలల్లో హాస్టల్స్‌లలో చదివించుకుంటూ లక్షలాది రూపాయాలు లూటీ చేసుకునే పరిస్థితి. దీంతో పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారు. పలితంగా చిన్న వయసులోనే బాల కార్మికులుగా మారుతున్నారు. బాలికలనయితే ఇంటి వద్ద ఉంచలేక తల్లిదండ్రులు చిన్న వయసులోనే వివాహాలు జరిపిస్తున్నారు. తద్వారా ఇవి వికటించి, తీవ్ర కష్టాలపాలవుతున్న కుటుంబాలు వున్నాయి. ఈ నేపథ్యంలో కొలిమిగుండ్ల మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని చాలా కాలంగా ప్రజలు, ప్రజా సంఘాలు, వివిధ వర్గాల నుండి డిమాండ్ వినిపిస్తూ వుంది. అయితే ప్రభుత్వాలు మారుతున్నా మండల ప్రజల కల మాత్రం నెరవేరలేదు. ప్రస్తుతం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ముఖ్యమంత్రి జగన్‌కు ప్రత్యేక చొరవ తీసుకొని విజ్ఞప్తి చేశారు. దీంతో ఉన్నత విద్యా కమీషనరేట్‌కు డిగ్రీ కళాశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాల్సిందిగా ముఖ్యమంత్రి కార్యాలయం ఆదేశించింది. దీంతో డిగ్రీ కళాశాల ఏర్పాటు కమిటీ సభ్యులు, నంద్యాల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శశికళ బృందం కొలిమిగుండ్లలో పర్యటించింది. జడ్పీచైర్మేన్ ఎర్రబోతులతో

కలిసి స్థల పరిశీలన చేపట్టారు. డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అనుకూలమైన 5ఎకరాల స్థలం కూడా సిద్ధంగా ఉండడంతో, నివేదికను త్వరితగతిన పూర్తి చేసి కమిషనరేట్‌కు పంపుతామని పెర్కొన్నారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే వచ్చే విద్యా సంవత్సరం నుండి తరగతులు ప్రారంభిస్తామని తెలిపారు. ఇక్కడి ప్రజా ప్రతినిధుల చొరవతోనే ఇది సాధ్యమైందని ఆమె అన్నారు. దీంతో తల్లిదండ్రులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా కొలిమిగుండ్ల మండలంతో పాటు, అవుకు, సంజామల మండలాలకు చెందిన కొన్ని గ్రామాల విద్యార్థులకు సైతం ఈ డిగ్రీ కళాశాల వరంగా మారనుంది. పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందుబాటులోకి రావడం అభినందనీయమని పలువురు పెర్కొంటున్నారు.

బూడిదపాడులో జగనన్న సురక్ష

- దృవపత్రాలు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

గూడూరు, జులై 15, ప్రభాతవార్త : గూడూరు మండలం బూడిదపాడు గ్రామంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు అన్ని రకాల దృవపత్రాలన్నీ సచివాలయంలో లభ్యమయ్యేటట్లు ఏర్పాటు చేశామన్నారు. జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు జనన, మరణ,కుల,ఆదాయ సర్టిఫికెట్లు వెంటనే అందించడం జరుగుతుందన్నారు. అనంతరం సభలో ప్రజలకు పలు రకాల దృవీకరణ పత్రాలను అందజేశారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వంతో ప్రజలకు అనేక రకాల సంక్షేమ పథకాలతో ఆర్థికాభివృద్ధి వైపు తీసుకుపోవడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలన్నీ తూచ తప్పకుండా ప్రజలకు అందిస్తున్నామన్నారు. వైకాపా చేపట్టుతున్న సంక్షేమ పథకాలకు ప్రజలంతా నేడు ఆకర్షిలపుతున్నారని చెప్పారు. ప్రజలు చూపిస్తున్న ఆదరణలతో వచ్చే ఎన్నికల్లో మళ్లి వైకాపా గెలుపొంది మరో సారి ముఖ్యమంత్రిగా జగనన్న అవుతారని ధీమావ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరస్వతీ,కన్వీనర్ మహేశ్వరరెడ్డి,ఎంపిటీసీ సభ్యులు చంద్రన్న,వైకాపా నాయకులు సుబ్బన్న,ఈరన్న,నాగరాజు,వరశేఖర్,మధుసూదన్ పాల్గొన్నారు.

కోసిగి ఎస్ఐగా సతీష్‌కుమార్ నియామకం..

కోసిగి, జూలై 15, ప్రభాతవార్త

కోసిగి పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్‌పెక్టర్‌గా బి.సతీష్‌కుమార్‌ను జిల్లా ఎస్పీ నియమించడంతో శనివారం ఆయన పదవీబాధ్యతలను స్వీకరించారు.. ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వర్తించిన రాజారెడ్డి కర్నూలు సమీపంలోని ఓర్వకల్లుకు బదిలీ కావడంతో ఆదోనిలో ట్రాఫిక్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న బి.సతీష్‌కుమార్ బదిలిపై కోసిగికి రావడం జరిగింది..ఈ మేరకు సతీష్‌కుమార్ స్థానిక పోలీసు స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించగా, సిబ్బంది ఆయనకు సాదరంగా గౌరవ వందనంతో ఆహ్వానం పలికారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోసిగి మండలంలో శాంతి, భద్రతలకు ఏలాంటి విఘాతం కలుగకుండ శక్తి వంచన లేకుండా ప్రజలకు న్యాయం అందించేలా కృషి చేస్తానన్నారు. నేరం చేసిన వారు ఎంతటి వారైనా సరే సహించేది లేదన్నారు. ఇందుకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమన్నారు.

రేపు బరక సంజీవరాయ స్వామి ఆలయంలో అమావాస్య పూజలు

గడివేముల, జూలై15, ప్రభాతవార్త ; గడివేముల గ్రామ ప్రజల సహకారంతో అమావాస్య సందర్భంగా సోమవారంనాడు మిడుతూరు మండలం రోళ్లపాడు గ్రామంలోని బరకలలో వెలిసిన బరక సంజీవరాయస్వామికి అమా వాస్య పూజలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అమావాస్యను పురస్కరించుకుని బరక సంజీవరాయ స్వామివారికి అభిషేకం, కుంకుమార్చన, ఆకుపూజ, పల్లకిసేవ, హోమం నిర్వహిస్తత్నున్నమని, అలాగే విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమంఏపడతామనిఇ గడివేముల గ్రామపెద్దలు తెలిపారు. గ్రామప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

విలేజ్ హెల్త్ క్లినిక్‌ను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

నంద్యాల,జూలై 15,ప్రభాతవార్త: జిల్లెల ప్రాదమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని చాబోలు గ్రామంలో గల విలేజ్ హెల్త్ క్లినిక్‌ను నంద్యల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఆర్.వెంకటరమణ ఆకస్మిఖ తనిఖీలు చేశారు. ఈ తనిఖీలో భాగంగా విలేజ్ హెల్త్ క్లినిక్ నందు జరుగుతున్న వ్యాధి నిరోదక టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. సచివాలయ ఆరోగ్య కార్యకర్త మరియు ఆశా కార్యకర్తలను వ్యాది నిరోదక టీకాల కార్యక్రమంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా ప్రతి గర్భిణి స్త్రీని మరియు 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలను మిస్ చేయకుండా వ్యాధి నిరోదక టీకాల కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు. గర్భిణి స్త్రీనికి పరీక్షలు జరిపి మరియు టీకాలు ఇచ్చిన తరువాత హెచ్ఎంఐఎస్ మరియు సిఎస్ఎస్ఎం పోర్టల్ నందు అప్లోడ్ చేయవలెనని మరియు వారికి ఎంసిపి క్వార్డ్స్ ఇచ్చి 4కి మెసేజస్ ఇవ్వాలని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చాబోలు గ్రామం నందు గల అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు.కేంద్రం నందు గర్భవతులకు, బాలింతలకు మరియు అడాలసెంట్ బాలికలకు డా.వై.ఎస్.ఆర్. పోషణ అందుతున్న సేవలను ఆరా తీసారు.

విద్యుత్ వైర్లను తొలగించి.. ప్రజల ప్రాణాలను నిలబెట్టండి..!

తుగ్గలి,జూలై 15,ప్రభాతవార్త : మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో సిపిఐ కాలనీలో ఇళ్లపై వెళ్లిన విద్యుత్ వైర్లను తొలగించి ప్రజల ప్రాణాలను నిలబెట్టాలని ఆ కాలనీవాసులు అధికారులను వేడుకుంటున్నారు. ఇటీవల తిరుమలేష్ అనే వ్యక్తి సెంట్రింగ్ పనిచేస్తుండగా విద్యుత్ వైర్లు తగిలి తీవ్ర గాయాలు కావడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. పాలకులు,ప్రజా ప్రతినిధులు,విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిత్యం ఎవరో ఒకరు తమ గ్రామంలో ఇళ్లపై వెళ్లిన విద్యుత్ వైర్లు తగిలి విద్యుత్ ప్రమాదాలకు గురవుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యేకు కూడా విద్యుత్ వైర్లను తొలగించాలని వినతిపత్రం కూడా అందచేయడం జరిగిందని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి విద్యుత్ వైర్లను తొలగిస్తామని హామీ ఇచ్చి నేటివరకు విద్యుత్ వైర్లు తొలగించకపోవడంతో తిరుమలేష్ అనే వ్యక్తి విద్యుత్ షాక్‌కు గురై తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యాడని మండిపడ్డారు. విద్యుత్ ప్రమాదానికి గురైన తిరుమలేష్‌కు నష్ట పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని కాలనీవాసులు కోరారు. గతంలో విద్యుత్ వైర్లు తగిలి ఎన్నో ప్రమాదాలు జరిగాయని గురుచేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇళ్లపై వెళ్లిన విద్యుత్ వైర్లను తొలగించి ప్రజల ప్రాణాలను నిలబెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రైలు నుంచి కింద పడి వ్యక్తి మృతి

ఆదోనిలీగల్, జూలై15, ప్రభాత వార్త ; కుప్పగల్-కోసిగి రైల్వేస్టేషన్ల కి.మీ. నం.509/5-7 వద్ద కుప్పగల్ యార్డు మెయిన్ అప్‌లైన్ ట్రాక్ పక్కన శనివారం మధ్యాహ్నం రైలు నుంచి కింద పడి ఓ వ్యక్తి మృతిచెందినట్లు రైల్వే ఎస్ఐ ఎం.రామస్వామి తెలిపారు. మృతుడి పేరు సుకులాల్(34), ఒడిశా రాష్ట్రానికి చెందిన వాడని తెలిపారు. ప్రమాదవశాత్తు రైలు నుంచి కింద పడి చనిపోయాడని చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న సీఎం జగన్..

:-ఆదర్శ పాలనతో మరింత ముందుకు..

:-కామనదొడ్డిలో గడపగడపలో ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి..

కామనదొడ్డి(కోసిగి), జూలై 15 : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగ న్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నాడని, ఆదర్శ పాలనలో మరింత ముందుకు తీసుకెళ్తున్నాడని మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి అన్నారు.. శనివారం కోసిగి మండలంలోని కామనదొడ్డి గ్రామంలో మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డితో కలసి ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి గడప గడప కార్యక్రమంలో పర్యటించారు.. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఈడిగ మునెమ్మ, గ్రామ నాయకులు ఈడిగ నరసింహులు, గ్రామస్థులు ఎంఎల్ఎకు ఘన స్వాగతం పలికారు.. పూల మాలలు, శాలువతో ఘనంగా సన్మానించారు..అనంతరం ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన, తహశీల్దార్ రుద్రగౌడ్, మండల అధికారుల సమక్షంలో ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అందించిన లబ్ధిని వివరించారు.. ఎంపీపీ లవకుశ ఈరన్న, మండల కన్వీనర్ బెట్టన్నగౌడ్, ఆవుల శ్రీనివాసరెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు మంఠం మహేంతేష్‌లతో కలసి గ్రామంలో ప్రతి గడప వద్దకు వెళ్లి ఇంటిలో వారిని ఆప్యాయంగా పలకరించి చినుకులు పడుతున్నా అలాగే ముందుకు కొనసాగుతూ ముఖ్యమంత్రి జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా.. ఇంకా ఎవైన సమస్యలున్నాయా అని మరీ అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ పేద, బడుగు,

బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు.. విద్య, వైద్యరంగాల అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు..నవరత్నాలతో ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమాన్ని అందించడమే కాకుండా ఆర్థికంగా బలోపేతం అయ్యేటందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నాడన్నారు.. ప్రతి కుటుంబానికి వైకాపా అండగా నిలిచి వారి అభ్యున్నతికి పాటుపడుతోందని సూచించారు..ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాడిగేని నరసింహులు, మాణిక్యరాజు, బుల్లినరసింహులు, వ్యవసాయాధికారి రాజు, ఏపియం సత్యమ్మ, మెడికల్ అధికారి డాక్టర్ మనోజ్‌కుమార్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షురాలిని కలిసిన కునిగిరి నీలకంఠ

ఆదోనిటౌన్, జూలై15, ప్రభాతవార్త ; ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షురాలుగా నియమితులైన దగ్గుబాటి పురందేశ్వరిని శనివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి కునిగిరి నీలకంఠ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కునిగిరి నీలకంఠ మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికల్లో రాష్ట్రం మొత్తం మీద కూడా పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేసి నూతన అధ్యక్షురాలు పురందేశ్వరి ఆధ్వర్యంలో పార్టీని గెలిపించే ప్రయత్నం చేస్తామన్నారు. పార్టీని అన్నివర్గాల్లో కూడా తీసుకుని బలోపేతం దిశగా వెళ్తున్నామన్నారు. ప్రధాని నరేంద్రమోదీ రాష్ట్రానికి చేస్తున్న అనేక అభివృద్ధి కార్యక్రమాల గురించి విస్తృతంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేయాలన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

మంత్రాలయం,జూలై 15,ప్రభాతవార్త: మండల కేంద్రమైన మంత్రాలయం,నదికైరవాడి గ్రామాల్లో కర్ణాటక మద్యాన్ని విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల వద్దనుండి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ జయరాం నాయుడు శనివారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు మంత్రాలయంలోని రాఘవేంద్రపురంలో ఉన్న మొండి వీరేష్,అదేవిధంగా నదికైరవాడి గ్రామానికి చెందిన కొర్నేల్ అనే ఇద్దరు వ్యక్తుల వద్దనుండి 288 టెట్రా పాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.వీటి విలువ బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.20,000 ఉంటుందన్నారు.ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.వీరివెంట ఎస్ఐ సోమశేఖర్‌రావు,సిబ్బంది గోపాల్,లింగప్రసాద్, రామచంద్రుడు,నరసింహారెడ్డి,రాధమ్మ తదితరులు ఉన్నారు.

శ్రీ మద్దిలేటిస్వామి క్షేత్రానికి రూ.3.69లక్షల ఆదాయం

బేతంచెర్ల,జూలై15,ప్రభాతవార్త: ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటిలక్ష్మినరసింహస్వామి దేవస్థానానికి రూ.3,69,511ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి,చైర్మన్ బి.సీతారామచంద్రుడులు శనివారం తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి,శ్రీ మహాలక్ష్మి అమ్మవార్లను దర్శించుకుని వివిధ రూపాలల్లో మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా భక్తులు దర్శనం టిక్కెట్లు,లడ్డూ ప్రసాదాల విక్రయం,లీజులు, బాడుగలు,విరాళాల ద్వారా స్వామిఅమ్మవార్లకు ఈ మొత్తాన్ని సమర్పించినట్లు వారు తెలిపారు.స్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చే భక్తులు కోవిడ్-19 నిబంధనలను తప్పక పాటించాలని ఈవో పాండురంగారెడ్డి కోరారు.

షాదిఖానాకు ముస్లింల అంగీకారం లేకుండా పేరు పెట్టారు

- ప్రస్తుత పేరు పై ముస్లిం మైనార్టీ ఓటింగ్‌లో నెగ్గితే ఊరు విడిచి పోతాం - టీడీపీ ముస్లిం మైనార్టీ నాయకులు

బేతంచెర్ల,జూలై15,ప్రభాతవార్త: పట్టణంలోని షాదిఖానా పేరు విషయంలో కేవలం వైసీపీ ముస్లిం మైనార్టీ నాయకులు మాత్రమే నిర్ణయం తీసుకుని ముస్లిం మైనార్టీ శేషారెడ్డి షాదిఖానాగా నామకరణం చేయడం జరిగిందని,14వేల మంది ముస్లింల్లో కేవలం కొంత మంది నిర్ణయంతో పెట్టిన ప్రస్తుత పేరును మైనార్టీ ఓటింగ్ నిర్వహించి నెగ్గితే తాము ఊరు విడిచి వెళ్లిపోతామని టీడీపీ ముస్లిం మైనార్టీ నాయకులు,మాజీ ఎంపిటిసి జాకీరుల్లా బేగ్,ఎం.ఎం.డి.జిక్రీయా,డాక్టర్ మస్తాన్ వలి,ఎం.ఎస్.వలి, ఫయాజ్‌లు ఛాలెంజ్ విసిరారు.శనివారం స్థానిక టీడీపీ కార్యాలయం నందు వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.షాదిఖానా నిర్మాణ సమయంలోనే ఏర్పడిన కమిటీ ముస్లిం మైనార్టీ షాదిఖానాగా రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని వారన్నారు.వైసీపీ నాయకులు ముస్లింలకు ఎలాంటి సంబంధంలేని బీపీ శేషారెడ్డి పేరును షాదిఖానాకు పెట్టడం పై తమ నాయకులు మాట్లాడితే ముస్లింలందరూ తీసుకున్న నిర్ణయమని చెప్పడం సిగ్గుచేటన్నారు.దాదాపు 14వేల మంది ముస్లింలు ఉన్నా పట్టణంలో కేవలం వైసీపీలో ఉన్న ముస్లిం నాయకులే ముస్లింలా అని వారు ప్రశ్నించారు.తాము కూడా మహమ్మదీయ ముస్లిం మైనార్టీ షాదిఖానాగా నామకరణం చేయాలని డిమాండ్ చేస్తున్నామని దీని పై ప్రస్తుతం ముస్లిం మైనార్టీ శేషారెడ్డి షాదిఖానా పేరు పై 12 మసీదుల్లో ఓటింగ్ నిర్వహించి అందులో మహమ్మదీయ ముస్లిం మైనార్టీ షాదిఖానాగా అత్యధిక మంది ముస్లింలు అంగీకరించకపోతే తాము ఊరు విడిచి వెళ్లడానికి సిద్ధమని మీరు పేరు మార్చేందుకు సిద్ధమా అని వారు ఛాలెంజ్ విసిరారు.ఈ సమావేశంలో టీడీపీ ముస్లిం మైనార్టీ నాయకులు,యువకులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికి విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరం..!

- క్రీడా శాఖ మంత్రి రోజా,శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

కర్నూలు రూరల్,జూలై 15,ప్రభాతవార్త : ప్రతిఒక్క విద్యార్థికి విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి రోజా,శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డిలు అన్నారు. శనివారం పగిడ్యాలలో ఇండోర్ స్టేడియం ప్రారంభోత్సవానికి వెళుతుండగా మార్గమధ్యలో గార్గేయపురం వద్ద ఆ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంత్రి రోజాకి స్వాగతం పలికి శాలువా,పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా గార్గేయపురం క్రీడాకారులు ప్రశాంత్,హిమబిందులు హాకీలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై ఒరిస్సా రాష్ట్రంలోని రూర్కెలాలో పాల్గొని రావడంతో మంత్రి రోజా,శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డిలు శాలువా,మొమెంటోలతో సత్కరించారు. అలాగే హాకీలో తర్ఫీదునిచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లును ఆమె అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడాకారులు ఆసక్తి గల క్రీడలో కష్టపడి రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.

రాఘవేంద్రస్వామి సన్నిధిలో హైకోర్టు జడ్జి

- జడ్జిని ఆశీర్వదించిన పీఠాధిపతి

మంత్రాలయం,జూలై 15,ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కర్ణాటక హైకోర్టు జడ్జి ఉమేష్ శనివారం మంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.వీరివెంట ఏఎస్ఐ ఆనంద్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

వార్తా విలేకరిపై వైసిపి గుండాల దాడి

- మాపైనే వార్తలు రాస్తావా చంపుతామని బెదిరింపు

నంద్యాల,జూలై 15,ప్రభాతవార్త: మహానందిలో ఎమ్మెల్యే సమక్షంలో వైసిపి నాయకులు వీరంగం సృష్టించారు. మాపైనే వార్తలు రాస్తావా అంటు మహానంది రిపోర్టర్‌పై దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. శనివారం సాయంత్రం మహానంది గ్రామ సచివాలయం ఆవరణంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మరియు అధికారులు పాల్గొన్నారు. సురక్ష కార్యక్రమం అయిపోయిన తరువాత న్యూస్ కవరేజ్ వెళ్ళిన వార్త రిపోర్టర్‌పై తిమ్మాపురంకు చెందిన వైసిపి నాయకుడు ఒంటెద్దు వీరారెడ్డి మరియు ఆయన అనురులు దాడిచేసి గాయపరిచారు. మాపైనే వార్తలు రాసే ధమ్ము నీకు ఉందా అంటు బూతులు తిడుతు నిన్ను చంపితే దిక్కెవడురా అంటూ దాడి చేశారు. తన వద్ద తుపాకితో బెదిరిస్తూ దళితుడైన రిపోర్టర్ మధుపై దాడిచేశారు. నిజాలను నిక్కచ్చిగా వార్త రాస్తే దాడులకు పాల్పడడం దారుణమని ఈ సంఘటనను చూచిన పోలీసులు దాడికి పాల్పడిన వారిని వదిలి పెట్టడం చూస్తే పరిస్థితిఎలాఉందోఅర్థం చేసుకోవచ్చునని విలేకర్లు తీవ్రంగా ఖండించారు.

రాష్ట్రమంత్రి అర్.కె.రోజా పర్యటన కార్యక్రమం విజయవంతం

పగిడ్యాల, జూలై 15, ప్రభాతవార్త : పగిడ్యాల జెడ్పీపాఠశాల క్రీడామైదానం శివారులో రూ. 1.19కోట్లతో నిర్మించిన ఇండోర్ స్టేడియం శనివారం మధ్యాహ్నం ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన రాష్ట్ర పర్యటక, సాంస్కృతిక, యువజనాభివృద్ధి శాఖమంత్రి అర్.కె.రోజా, ఎపి శాప్‌చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, అడుగడుగున వైకాపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు అడుగడుగున నీరాజనాలు పలికారు. మోటర్‌బైకులతో భారీర్యాలీ నిర్వహించారు. పగిడ్యాల నుండి ముచ్చుమర్రి వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం బైరెడ్డి సిద్ధార్థరెడ్డి స్వగృహానికి మంత్రి రోజా, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి చేరుకున్నారు. గ్రామంలోని వీధుల్లో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, రోజా ప్లెక్సీలతో నిండిపోయింది. నియోజకవర్గం నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అత్యధిక సంఖ్యలో రావడంతో జనంతో కిక్కిరిసిపోయింది. మంత్రి రోజాను చూడటానికి జనం బైరెడ్డి సిద్ధార్థరెడ్డి స్వగృహంవద్ద ఇసుకవేస్తే రాలనంత జనం రావడం చర్చనీయాంశంగా మారింది. ఆమెకోసం చాలా సేపు ఎదురు మహిళలు, యువకులు ఎదురు చూశారు. ఇంటినుండి నుంచి బయటికి రావడంతో కేరింతలతో బైరెడ్డి స్వగృహం మారుమ్రోగింది. ఈకార్యక్రమంలో మహిళలు ఎక్కువ సఖ్యంలో పాల్గొనడం విశేషం. మంత్రి రోజా కార్యక్రమంలో విజయవంతమైనట్లు తెలిపారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను భోదించాలి

- రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్

ఆలూరు,జూలై 15,ప్రభాతవార్త : పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని,విద్యార్థులకు ఉపాధ